మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం - 18 - అక్టోబర్ - 2026 : పేజీలు 8

## ధర్మవరంలో ఏడవ రోజు సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవార్లు



మిగతా 2లో

# బాలయ్య చూపు ఎవ్వరివైపు?




- చిలమత్తూరు టీడీపీలో రసవత్తరంగా పోరు
- జడ్పీటీసీ జనరల్, ఎంపీపీ బీసీ మహిళకు రిజర్వ్డ్
- టికెట్ల ఎంపికలో ధన బలమా ? విధేయతా ..?
- జడ్పీటీసీ రేసులో సోమగట్ట తిప్పారెడ్డి ముందంజ
- ఎంపీపీ హామీ కన్వీనర్ శ్రీనివాసులుకా ? కొడికొండ బాలాజీకా ?

మిగతా 2లో



**చిలమత్తూరు అక్టోబర్ 17, మనంన్యూస్ :** చిలమత్తూరు మండల ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు కావడంతో అధికార పార్టీ టీడీపీ తరుపున బరిలో ఎవరుంటారానేది ఆసక్తిగా మారింది. ఎమ్మెల్యే బాలకృష్ణ మదిలో స్థానం ఎవ్వరికనేది ఉత్కంఠ మారింది. ఎంపీపీ స్థానం బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో ఆ వర్గ మహిళలను ఎంపీటీసీలుగా పోటీలో నిలుపేందుకు మండల నేతలు ఏర్పాట్లు చేసుకొంటున్నారు. ఈ రేసులో



## ధర్మవరంలో ఎన్నికల ఏర్పాట్లను

# పరిశీలించిన కలెక్టర్ శ్యాంప్రసాద్



- నిన్నటి వరకు 83 నామినేషన్లు దాఖలు.. ఈ నెల 28న పోలింగ్
- ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ జరుగుతుంది..
- ఎట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు..

**ధర్మవరం అక్టోబర్ 17 మనం న్యూస్ :** ధర్మంవరం మున్సిపల్ కార్యాలయంతో పాటు బి.ఎస్.ఆర్. ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సందర్శించి, నామినేషన్ల స్వీకరణప్రక్రియను శనివారం పరిశీలించారు. అనంతరం ఎన్నికల అధికారులు రాం భూపాల్ రెడ్డి, వెంకట రమణయ్యలను స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2లో



## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జెసి

- స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్లను పరిశీలించిన అనంతపురం జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్



**కళ్యాణదుర్గం, అక్టోబర్ 17 మనంన్యూస్ :**

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అర్బన్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సజావుగా చేపట్టాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ పేర్కొన్నారు. శనివారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపడుతున్న నామినేషన్ ప్రక్రియను, భద్రతా ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) సి. విష్ణు చరణ్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ముందుగా స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ విధానం, రికార్డుల నమోదు తీరుపై అధికారులను ఆరా తీశారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి, అక్కడ ఎన్నికల నిమిత్తం సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ బాక్సుల భద్రతకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కౌంటింగ్ హాల్ వద్ద నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేసీ వెంట కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ తదితర అధికారులు ఉన్నారు.

## రెండవ రోజు నామినేషన్ల భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా



- నామినేషన్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు... నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- అభ్యర్థులు, మద్దతుదారులు సంయమనం పాటించాలి...ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియకు సహకరించాలి
- జిల్లాలో...అనంతపురం నగర పాలక సంస్థ డివిజన్లతో పాటు తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం మున్సిపల్ వార్డులకు రెండవ రోజు కొనసాగిన నామినేషన్లు దాఖలు
- జిల్లా ఎస్పీ పి. జగదీష్

మిగతా 2లో

## టీడీపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి

- ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ
- ప్రతి స్థానంలో గెలుపే లక్ష్యమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



**చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 17 మనంన్యూస్ :** మండలంలో తెలుగుదేశం పార్టీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో కొందరు ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ సాగుతోంది. గత రెండు రోజులుగా 13 మంది ఎంపీటీసీ, సర్పంచులు, జడ్పిటిసి అభ్యర్థుల ఎంపికకు సంబంధించి వరుస సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మండలం పరిధిలోని అభ్యర్థులపై సుదీర్ఘంగా చర్చించి, శనివారం చెన్నేకొత్తపల్లి మండలంలోని పలు ఎంపీటీసీ స్థానాల అభ్యర్థుల ఎంపికపై ముఖ్య నేతలతో కలిసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ, జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు. పొత్తులో భాగంగా సీట్ల కేటాయింపులకు సంబంధిం చిన అంశాలను చర్చించారు. మండలంలోనీ అభ్యర్థులు దాదాపుగాస్పష్టత వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ.. రిజర్వేషన్ల ప్రకారం ప్రజలలో మంచి గుర్తింపు ఉన్న నాయకులను అభ్యర్థులుగా ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో తెలుగుదేశం పార్టీ క్లీన్ స్వీప్ చేయడమే తమ లక్ష్యం జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకునేలా ముందుకు సాగుతున్నా మన్నారు. అభ్యర్థుల ఎంపికలో ఏకపక్ష నిర్ణయాలు లేకుండా, స్థానిక నాయకులు, కార్యకర్తలు అందరి అభిప్రాయాలను క్షుణ్ణంగాసేకరిస్తున్నామని.. అన్ని సమీకరణాలను, అంశాలను నిశితంగా పరిశీలించిన తర్వాతేతుదిఅభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## ధర్మవరంలో ఏడవ రోజు సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవార్లు

**ధర్మవరం అక్టోబర్17, మనంన్యూస్ :** దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ధర్మవరం పట్టణంలోని పలు దేవాలయాల్లో ఏడవ రోజు అమ్మవార్లు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాలకు భక్తులు తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణం లోని కొత్తపేటలో ఉన్న శ్రీ విజయజ్ఞాన చౌడేశ్వరి దేవి (చౌడమ్మ కట్ట) ఆల యంలో అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే సాలే వీధిలోని పెద్దమ్మ తల్లి ఆలయంలోనూ ఏడవ రోజు అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో కొలువుదీరారు.అదేవిధంగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల ఏడవ రోజు సాయంత్రం అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు అనుగ్రహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.మరోవైపు, పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ఏడవ రోజు అమ్మవారు మహాలక్ష్మీ దేవిఅలంకరణలో దర్శనమిచ్చారు.ఆలయాల్లోభక్తిశ్రద్ధలతోపూజా కార్యక్రమా లు నిర్వహించడంతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ధర్మవరంలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శ్యాంప్రసాద్

మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. నిన్నటి వరకు చైర్‌పర్సన్, కౌన్సిలర్ స్థానాలకు మొత్తం 83 నామినేషన్లు దాఖలయ్యాయని, రేపటి వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా సమయాలు కేటాయించి క్రమపద్ధతిలో నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు చెప్పారు.ధర్మవరంపై ప్రత్యేక దృష్టి సారించామని, శాంతిభద్రతల పరిరక్షణకు తిరుపతి నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పించినట్లు వెల్లడించారు. డీఎస్పీ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ నెల 19న నామినేషన్ల పరిశీలన, 21న మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ వివరించారు. అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని, 25న ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహిస్తామని చెప్పారు. ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 28న పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సామగ్రి, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు.



## రెండవ రోజు నామినేషన్ల భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా

అనంతపురం, అక్టోబర్ 17 మనం బ్యూరో : మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగుతున్న నేపథ్యంలో నామినేషన్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. నామి నేషన్ కేంద్రాల వద్ద గుమిగూడే వ్యక్తుల విషయంలో నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించాలని తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వారి మద్దతుదారులు ఎన్నికల నిబంధనలను పాటించాలని, పరస్పర వాగ్వాదాలు, ఘర్షణలకు దిగకుండా సంయమనం పాటించాలని ఎస్పీ కోరారు. నామినేషన్ల ప్రక్రియకు ఆటంకం కలిగించడం, ఇతరులను బెదిరించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ విజ్ఞప్తి చేశారు.

# బాలయ్య చూపు ఎవ్వరివైపు?

మండల కన్వీనర్ శ్రీనివాసులు, కొడికొండ బాలాజీ ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది. సీనియారిటిలోనూ, విధేయతలోనూ పార్టీకి ఇద్దరూ సమానంగా ఉండడంతో ఎంపీపీ పదవి ఎవరికి వరిస్తుందనేది ఆసక్తిగా మారింది.

**జడ్పీటీసీ అభ్యర్థిగా అన్ని కోణాల్లోనూ తిప్పారెడ్డి ముందంజ..!**

జడ్పీటీసీ స్థానం అన్ రిజర్వ్‌డ్ కావడంతో మండలంలోని ఏ నాయకునివైపు ఎమ్మెల్యే బాలకృష్ణ మొగ్గు చూపుతారనేది ఆసక్తిగా మారింది. అనేకమంది ఆశావహులు ఉన్నా, అన్ని కోణాల్లోనూ సరితూగే వ్యక్తిని బరిలోకి దించేందుకు ఎమ్మెల్యే కార్యాలయం ముమ్మర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. జడ్పీటీసీ జనరల్ కావడంతో అవతల పార్టీ సామాజికంగా, ఆర్థికంగా బలమైనా అభ్యర్థిని నిలిపే అవకాశముందనే భావనతో, అంతే స్థాయిలో సరితూగే వ్యక్తిని నిలుపనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మండల పరిధిలో రెడ్డి సామాజిక వర్గం మూడో స్థానంలో ఉండడమే కాకుండా బలంగా, రాజకీయ ప్రభావంతంగా ఉండడంతో ఆ వర్గ నేతను ఎంపిక చేయబోతున్నట్లు టాక్ నడుస్తోంది. ఈ రేసులో సోమగట్ట తిప్పారెడ్డి ముందంజ ఉన్నట్లు టీడీపీలో చర్చ నడుస్తోంది. పార్టీకి తిప్పారెడ్డి విధేయుడిగా ముద్ర పడడంతో ఆయనకు కలిసొచ్చే అంశంగా ఉన్నట్లు ప్రచారం. సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉండడంతో మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితునిగా ముద్ర వేసుకోవడం ఆయనకున్న మరో బలం. అంతేకాకుండా మండల పరిధిలో రెడ్డి సామాజిక వర్గం బలంగా ఉంది. ఆ సామాజిక వర్గం ఓటు బ్యాంకు వైయ్యస్సార్ సీపీకి అండగా ఉండడంతో ఆ ఓట్లను పొందే నాయకుని కోసం టీడీపీ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కోణంలో కూడా తిప్పారెడ్డి టీడీపీకి సరైన అభ్యర్థిగా కనబడుతున్నట్లు చర్చ నడుస్తోంది. యువజన కాంగ్రెస్లోనూ, కాంగ్రెస్ లోనూ, అనంతరం టీడీపీలోనూ సుధీర్గంగా పనిచేయడంతో మండలంలో అన్ని పార్టీల, నాయకుల, వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఉండడం తిప్పారెడ్డి అభ్యర్థిత్వానికి బలంగా మారినట్లు తెలుస్తోంది. మరోవైపు చాగలేరు, పలగలపల్లి, మరసలపల్లి, టేకులోడు పంచాయతీల్లో ఆయనకు బంధుత్వాలు ఉండడం గెలుపుకు ధీమా మరో కారణంగా కనబడుతోంది. మండలంలోని అన్ని పంచాయతీల్లో కాంగ్రెస్ పాత నేతలందరితోనూ మంచి సంబంధాలు ఉండడంతో తిప్పారెడ్డిని దీటైనా అభ్యర్థిగా ఎమ్మెల్యే కార్యాలయం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్టీ నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తుండడంతో ఎమ్మెల్యే కార్యాలయం దృష్టిలో ప్రత్యేక స్థానం పొందారు. అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సామాజిక కార్యక్రమాలు చేస్తుండడంతో పార్టీలో మంచి పేరు పొందారు. సీసీ రోడ్లు, ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు, మండలంలో ప్రసిద్ధిగాంచిన సోమగట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి, విజయవంతంగా రాథోత్సవం వంటి కార్యక్రమాలు ఎమ్మెల్యే కార్యాలయం దృష్టిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆర్థికంగా పార్టీ కొద్దిగా సహాయం చేసినా, జడ్పీటీసీ స్థానం సులభంగా గెలవచ్చనే భావనతో ఎమ్మెల్యే కార్యాలయం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే అంతిమంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మనుసులో ఎవరికి స్థానం ఉంటే వారికి జడ్పీటీసీ టికెట్ దక్కే అవకాశముంది.



## గెలుపు కోసం ఓట్లు.. ప్రజల మనసులు గెలవడమే అసలైన విజయం



- ప్రజల నమ్మకమే పునాది.. గ్రామాభివృద్ధే లక్ష్యం కావాలి
- ఎన్నికల వేళ హామీల వర్షం.. గెలిచాక సేవల పరంపర కావాలి
- ఎన్నికలు పదవిని అందిస్తాయి.. ప్రజాసేవే శాశ్వత గౌరవాన్ని తెస్తుంది...మనంలో ప్రత్యేక కథనం

**గోరంట్ల అక్టోబర్ 17 మనంన్యూస్ :** పదవి వస్తే అధికారం కాదు.. బాధ్యత గుర్తుకు రావాలి! ఎన్నికల వేళ పలకరింపులు కాదు.. ఎన్నికల తర్వాత కూడా ప్రజల మధ్య ఉండే మనసు కావాలి! హామీలతో ఆశలు కల్పించడం కాదు.. ఆచరణతో నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి! ఆర్భాటాలతో గుర్తింపు తెచ్చుకోవడం కాదు.. ప్రజాసేవతో గౌరవం సంపాదించాలి! ప్రజల ఓట్లతో గెలిచిన ప్రతి ప్రజాప్రతినిధి గుర్తుంచు కోవాల్సిన సత్యం ఒక్కటే.. గెలుపు పదవిని ఇస్తుంది.. ప్రజాసేవ ప్రజల హృదయాల్లో స్థానం కల్పిస్తుంది.పంచాయతీ ఎన్నికలు అంటే కేవలం గెలుపోటముల వ్యవహారం కాదు.. ఒక గ్రామ భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రజాస్వామ్య ప్రక్రియ. గ్రామానికి ఎవరు ప్రాతినిధ్యం వహించాలి? ప్రజల సమస్యలను ఎవరు పట్టించుకోవాలి? అభివృద్ధి దిశగా ఎవరు బాధ్యతగా అడుగులు వేయాలి? అనే ప్రశ్నలకు సమాధానం వెతకాల్సిన సమయం ఇది. కులం, మతం, డబ్బు, వ్యక్తిగత అభిమానా లకు అతీతంగా అభ్యర్థుల నిజాయితీ, పనితీరు, సేవాదృక్పథాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవడం ప్రతి ఓటరు బాధ్యత.ఎన్నికల సమయంలో కనిపించే హడావుడి, ఆర్భాటాలు, ఆకర్షణీయమైన హామీలకంటే.. ఎన్నికల అనం తరం ప్రజల కోసం చేసే పనులే ముఖ్యం. ప్రతి ఇంటి సమస్యను వినడం, ప్రతి ఒక్కరినీ గౌరవంగా పలకరించడం, పేదల కష్టాలను అర్థం చేసుకోవడం, ప్రజలకు అందుబాటులో ఉండటం నాయకత్వానికి నిజమైన అర్థాన్నిస్తాయి. ఎన్నికల వేళ ప్రజల దగ్గరకు వెళ్లే నాయకులు.. గెలిచిన తర్వాత కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి....గ్రామంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధుల ప్రాధాన్య బాధ్యత కావాలి. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడటం, అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిం చడం, ప్రజల అభిప్రాయాలకు విలువనివ్వడం వారి పనితీరులో కనిపించాలి. పదవి అలంకారం కోసం కాదు.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు రావడానికి అనేఆలోచన ప్రతినాయకుడిలో బలప డాలి.అదేవిధంగా ఓటర్లు కూడా తాత్కాలిక ప్రలో భాలకు లోనుకాకుండా, అభ్యర్థుల గత పనితీరు, నిజాయితీ,గ్రామాభివృద్ధిపై అవగాహనను పరిశీ లించాలి. కులం కాదు.. మతం కాదు.. డబ్బు కాదు.. ప్రజల పట్ల బాధ్యత, అభివృద్ధిపై నిబద్ధతే నిర్ణయానికి ప్రాతిపదిక కావాలి. అవకాశవాదా లకు, వ్యక్తిగత ప్రయోజనాలకు తావివ్వకుండా ప్రజాస్వామ్య విలువలను గౌరవి ంచాలి.ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారైనా, స్వగ్రామంలో నివసిస్తున్నవారైనాగ్రామ భవిష్యత్తుపై బాధ్యత కలిగి ఉండాలి. మన కుటుంబాల జీవన ప్రమాణాలు, మన పిల్లల భవిష్యత్తు, గ్రామంలోని మౌలికసదుపాయాలు.. ఇవన్నీ స్థానిక అభివృద్ధితో ముడిపడిఉంటాయి. అందుకే ప్రతి ఓటు విలువను గుర్తించి, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించు కోవాలి. ప్రజాప్రతి నిధులకు ఒక విజ్ఞప్తి.. ప్రజల నమ్మకాన్ని పదవితో కాదు, పనితో గెలుచు కోండి! ఓటర్లకు ఒక విజ్ఞప్తి.. ఆర్భాటాలను కాదు, అభ్యర్థుల ఆచరణను పరిశీలించండి! ఎన్నికల సమయంలో రాజకీయ అభిప్రాయాలు వేరుగా ఉన్నా,ఎన్నికలఅనంతరం గ్రామఐక్యతను కాపాడు కుంటూ అభివృద్ధి కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలి.గుర్తుంచుకోండి.. ఎన్నికల్లో గెలవడం ఒక అవకాశం మాత్రమే.. ఆ అవకాశాన్ని ప్రజాసేవకు ఉపయోగించుకోవడమే అసలైన బాధ్యత. ప్రజల సమస్యలకుస్పందించే నాయకత్వం, ప్రజాస్వా మ్యాన్ని గౌరవించే పాలన, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న కార్యాచరణ.. ఇవే ఆరోగ్యకరమైన గ్రామపరిపాలనకుపునాదులు. పదవి తాత్కాలికం.. ప్రజలఅభిమానంశాశ్వతం!ప్రచారం కొంతకాలం.. ప్రజలకు చేసిన సేవ చిరకాలం! గెలుపు ఒక్కరోజు.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నిరంతర బాధ్యత!ఆలోచించి ఓటు వేయండి.. బాధ్యతగా పనిచేయండి.. ప్రజాస్వామ్య విలువలను కాపాడండి.. గ్రామాభివృద్ధికి బాటలు వేయండి!

# పదవికంటే ప్రజాసేవే ముఖ్యం.. ధర్మవరం అభివృద్ధికి ప్రాధాన్యం...!



**ధర్మవరం అక్టోబర్ 17 మనన్యూస్ :** పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ధర్మవరపట్టణ టీడీపీ అధ్యక్షుడు, కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పరిశే సుధాకర్ స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు, ధర్మవరంలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగిస్తూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పరిశే సుధాకర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్ దాఖలు రాష్ట్ర సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మీడియాఅధికార ప్రతినిధి శ్రీనివాసులు, కుటుంబ సభ్యులతో కలిసి రెండవ రోజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకంతో చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన ఈ అవకాశాన్ని పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పరిశే సుధాకర్ అన్నారు. చేనేత సామాజిక వర్గానికి చెందిన తనకు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం గర్వకారణమని తెలిపారు. మదనపల్లె, హిందూపురం, ధర్మవరం మున్సిపల్ చైర్మన్ స్థానాలను చేనేత వర్గానికి కేటాయించడం సంతోషకరమన్నారు.చేనేత వర్గానికి రాజకీయంగా మరిన్ని అవకాశాలులభించాలనిఆకాంక్షించారు. రాష్ట్రంలో చేనేత సామాజిక వర్గానికి ఎమ్మెల్యే స్థానాల్లోనూ తగిన ప్రాధాన్యత కల్పించాలని, తమ వర్గానికి పది అసెంబ్లీ స్థానాల్లో అవకాశం కల్పించే దిశగా రాజకీయ పార్టీలు ఆలోచించాలని కోరారు.

**ధర్మవరం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత...** ధర్మవరం పట్టణం ప్రశాంతంగా ఉండటంతో పాటు అభివృద్ధి పరంగా మరింత ముందుకు సాగాలన్నదే తన ఆకాంక్ష అని సుధాకర్ తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా కొనసాగిన ప్రశాంత వాతావరణం భవిష్యత్తులోనూ కొనసాగాలని కోరుకుంటున్నట్లుచెప్పారు.పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ముఖ్యంగా పట్టణంలో శ్మశానవాటిక స్థల సమస్యపరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలఅవసరాలనుగుర్తించి, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ ధర్మవరం అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

**చేనేత కార్మికులకు చేదోడు వాదోడుగా ఉంటా...** ధర్మవరం చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పరిశే సుధాకర్ పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.గతంలో చేనేత కార్మికులకు సంబంధించి చోటుచేసుకున్న చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్దేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. కార్మికులకు ఎదురయ్యే సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానన్నారు. చేనేత రంగం అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి చేదోడు వాదోడుగా నిలుస్తానని స్పష్టం చేశారు.

- కూటమి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పరిశే సుధాకర్
- ధర్మవరంలో ప్రశాంత వాతావరణం కొనసాగించేందుకు కృషి చేస్తా
- ధర్మవరం అభివృద్ధి, ప్రజాసేవే నా లక్ష్యం
- చేనేత కార్మికులకు అండగా ఉంటా.. టీడీపీ, కూటమి నాయకత్వం నమ్మకాన్ని నిలబెడతా: పరిశే సుధాకర్

**పదవికంటే ప్రజాసేవే ముఖ్యం...** సంపాదన కంటే పట్టణ అభివృద్ధి, ప్రజలకు సేవ చేయడమే తనకుముఖ్యమనిపరిశేసుధాకర్ అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అత్యవసర సమయాల్లో వారికి సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలతోఅవకాశం లభిస్తే ధర్మవరం అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పూర్తి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. టీడీపీ, కూటమి నాయకత్వంతనకుఅప్పగించినబాధ్యతను సమర్థవంతంగానిర్వర్తిస్తూ,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన లక్ష్యమని పరిశే సుధాకర్ స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిడగల్లు శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామికి విశేష ప్రత్యేక పూజలు



– దేవస్థానం అర్చకులు హరీష్ బట్టర్

**అమరాపురం,అక్టోబర్ 17,మనన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి వారికి శనివారం విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు,పంచామృతభిషేకం జరిపి, ప్రత్యేక అలంకరణ చేసి, స్వామి వార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో కూర్చుండబెట్టి పూజలు జరిపి భక్తులు భక్తి శ్రద్ధలతో పల్లకితో ప్రాకారోత్సవం నిర్వహించి భక్తులు తమ మొక్కుబడి తీర్చుకున్నారు. స్వామి వారి ఉత్సవ మూర్తులతో గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తే భక్తులు కోరిన కోర్కెలను స్వామి వారు తప్పకుండ తీరుస్తారన్న భక్తుల అపార నమ్మకం. ప్రాకారోత్సవం అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. దేవాలయం అభివృద్ధికమిటీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దాసోహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతావాసులే కాక, కర్నాటక, ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# నిన్న ఘర్షణలు...నేడు కట్టుదిట్టమైన బందోబస్తు..!





**ధర్మవరం అక్టోబర్ 17 మనన్యూస్ :** ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో శుక్రవారం చోటుచేసుకున్న ఘర్షణల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా రెండో రోజు నామినేషన్ల సందర్భంగా పట్టణంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఒకవైపు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగగా, మరోవైపు పట్టణంలో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు దాఖలు చేశారు.

**ఘర్షణల నేపథ్యంలో పోలీసుల అప్రమత్తత...** శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని బీఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలవద్ద, మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను లాక్కోవడం, ఇరువర్గాల మధ్య రాళ్లు రువ్వుకోవడం వంటి ఘటనలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు లాఠీచార్జి చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనల్లో వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పార్టీకార్యకర్తలు గాయపడటతో చికిత్స అనంతరం గాయపడిన వారిని వీల్‌చైర్లలో రోడ్డుపై ప్రదర్శనగా తీసుకెళ్లడంతో పాటు పోలీస్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియకు పోలీసులు మరింత భద్రతను పెంచారు.

**144 సెక్షన్, పోలీస్ యాక్ట్ అమలు...** నామినేషన్ల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. పట్టణంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్‌తో పాటు సంబంధిత పోలీస్ నిబంధనలను అమలు చేస్తూ భద్రతను కట్టుదిట్టం చేశారు. బీఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద 100 మీటర్లు, 500 మీటర్ల పరిధుల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు, జనసమూహాలపై నిఘా ఉంచారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు చట్టానికి లోబడి వ్యవహరించాలని పోలీసులు సూచించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఘర్షణలకు దారితీసే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

**ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు...** జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా వ్యవహరించారు. నామినేషన్ల కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పరిస్థితిని నిరంతరం గమనించారు. ఫలితంగా రెండో రోజు నామినేషన్ల ప్రక్రియలో చిన్నపాటి ఘర్షణలు కూడా చోటుచేసుకోకుండా, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను ప్రశాంతంగా దాఖలు చేశారు. నిన్నటి ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టడం, నామినేషన్ల కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయడంతో ఎన్నికల అధికారులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.ఎన్నికలప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు పోలీస్ శాఖ, ఎన్నికల అధికారులు సమన్వయంతోచర్యలుచేపట్టారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో ధర్మవరం పట్టణంలోరాజకీయ వాతావరణం వేడెక్కినప్పటికీ, రెండో రోజు పోలీసుల కట్టుదిట్టమైన భద్రత మధ్య నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. రానున్న రోజుల్లోనూ ఇదే తరహాలో శాంతిభద్రతలను కాపాడుతూ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడంపై పోలీస్ శాఖ దృష్టి సారించింది.

- ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు.. నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసుల నిఘా..
- 144 సెక్షన్ అమలు.. బీఎస్ఆర్ పాఠశాల వద్ద బారికేడ్లు...
- ఉద్రిక్తతల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీస్ శాఖ...
- అల్లర్లకు తావులేకుండా నామినేషన్లు.. ధర్మవరంలో పటిష్ట భద్రత...
- రాజకీయ వేడి మధ్య ప్రశాంతంగా సాగిన నామినేషన్ల ప్రక్రియ



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదు

- జిల్లా ప్రజలు గమనించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 17 మనన్యూస్ :** అక్టోబర్ 19వ తేదీన సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలు మరియు మహర్నవమి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్నందున అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంజరగదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు ఎవరూ రాకూడదని తెలిపారు. క్షేత్రస్థాయిలో కూడా పీజీఆర్ఎస్ నిర్వహించడం జరగదని తెలిపారు.

# విద్యుత్ డీఈఈగా షేక్ నాగూర్ వలి బాధ్యతల స్వీకరణ



**ధర్మవరం అక్టోబర్ 17 మనన్యూస్ :** పట్టణంలోని కాయగూరల మార్కెట్ సమీపంలో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ డీఈఈగా షేక్ నాగూర్ వలి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు నెల్లూరులో ఏఈగా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై ధర్మవరానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజలకు, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే నేరుగా కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చని సూచించారు.ప్రజలు విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని, వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ స్తంభాల నుంచి అక్రమంగా విద్యుత్తును వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ శాఖకు ప్రజలు సహకరించి, సురక్షితమైన విద్యుత్ వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.

# ధర్మవరం మున్సిపాలిటీలో ఒక్కరోజే 117 నామినేషన్లు...

## ఇప్పటివరకు 180 నామినేషన్లు దాఖలు..







**ధర్మవరం అక్టోబర్ 17, మనం న్యూస్ :** ధర్మవరం పురపాలక సంఘ పరిధిలోని 48 వార్డులకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీన 63 మంది నామినేషన్లు



వేయగా...17న ఒక్కరోజే 117 నామినేషన్లు దాఖలయ్యాయని, ఇప్పటివరకు మొత్తం 180 నామినేషన్లు సమోదైనట్లు వెల్లడించారు. ఎనిమిది మంది చైర్మన్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీల వారీగా నేటి నామినేషన్లు.. తెలుగుదేశం పార్టీ నుంచి 55, వైఎస్సార్‌సీపీ నుంచి 34, జనసేన నుంచి 16, స్వతంత్ర అభ్యర్థులుగా 7, బీజేపీ నుంచి 5 నామినేషన్లు దాఖలయ్యాయి.

బీఎస్పీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, ఎన్సీపీ, ఇతర పార్టీల నుంచి నేడు నామినేషన్లు దాఖలు కాలేదన్నారు. ఎన్నికల నిబంధనలకు అను గుణంగా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోందని, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ తెలిపారు.



# సమయానికి వస్తేనే నామినేషన్‌కు అనుమతి...!

## అభ్యర్థులు మధ్యాహ్నం 3 గంటల్లోపే కార్యాలయంలోకి చేరుకోవాలి: సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య



**ధర్మవరం అక్టోబర్ 17 మనంన్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు నిర్ణీత సమయానికి చేరుకోవాలని, మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్ కోసం వచ్చే వారికి కార్యాలయంలోకి అనుమతి ఉండదని సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు.శనివారం ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసేందుకు వైసీపీ మాజీ కౌన్సిలర్ బ్రహ్మయ్య చారి, కోటం ఆనంద్ వచ్చేసరికి నిర్ణీత సమయం దాటిపోయింది. దీంతో ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు బందోబస్తులో ఉన్న అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్, డీఎస్పీ శ్రీనివాసులు వారిని కార్యాలయంలోకి అనుమతించకుండా వెనక్కి పంపించారు.నేడు నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో అభ్యర్థులు ముందుగానే కార్యాలయానికి చేరుకోవాలని కమిషనర్ సూచించారు. నామినేషన్లు దాఖలు చేయాలనుకునే వారు తప్పనిసరిగా మధ్యాహ్నం 3 గంటల్లోపు కార్యాలయంలోకి చేరుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

# మడకశిర వైసీపీ చైర్మన్ అభ్యర్థిగా ఓం కుమార్ నామినేషన్ దాఖలు



**మడకశిర, అక్టోబర్ 17,మనంన్యూస్:** ఇదే నెల జరగనున్న మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా వైసీపీ పట్టణ అధ్యక్షుడు, పట్టణంలోని 6వ వార్డుకు చెందిన ఓంకుమార్ శనివారం నామినేషన్ దాఖలు చేసారు.ఎన్నికల అధికారి ఎం.శ్రీనివాస్ భాస్కర్ చైర్మన్ అభ్యర్థుల నామినేషన్ దరఖాస్తును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ఇంచార్జి ఈరలక్కప్ప, వైసీపీ ఎస్ఇసి సభ్యుడు వైసి గోవర్ధన్ రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళకు నిత్యవసర సరుకులు అందజేత

**అనంతపురం, అక్టోబర్ 17 మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మలమురళి ఆధ్వర్యంలో నగర శివారులోని ఒంటరి మహిళలకు రెండు నెలలకు సరిపడా 42 రకాల నిత్యవసర సరుకులను అందించారు. ఒంటరి మహిళ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండడాన్ని గమనించిన నిర్మలమురళి శనివారం రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్ ను ఆమెకు అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ట్రస్టు సభ్యులు శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా సహకారం అందించినట్లు తెలిపారు. ఆర్థిక ఇతర ఇబ్బందులతో ఉన్న ఒంటరి మహిళలకు ఇరుగుపొరుగు వారి చేయూతను ఇవ్వాలని కోరారు. అలా కాకుండా కొంత మంది ఒంటరి మహిళలను లేనిపోని మాటలు అనటం, ఇబ్బందులకు గురి చేయటం సరికాదన్నారు. అలాంటి వారి పరిస్థితులను గుర్తు చేసుకొని వారి స్థానంలో మీరు ఉంటే ఎలాంటి పరిస్థితులు ఉంటాయో తెలుసుకోవాలని సూచించారు. అవసరంలోనూ ఆపదలోను ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మంచి మనసుతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భారతి, శ్రీనివాసులు, శకుంతల, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.




# ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి బీఎస్పీ ఆహ్వానం

**ధర్మవరం, అక్టోబర్ 14, మనం న్యూస్ :** ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా పోటీ చేయాలనుకునే ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 16వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ కోరారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని ఇప్పటికే ఖరారు చేసినట్లు తెలిపారు. ఏనుగు గుర్తుపై పోటీ చేసేవారికి ప్రాధాన్యత ఇస్తామని, అర్హులైన స్వతంత్ర అభ్యర్థులకు కూడా పార్టీ మద్దతు అందిస్తామని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు 8639261441, 9885383330 నంబర్లలో సంప్రదించాలని





సూచించారు. ధర్మవరం చైర్‌పర్సన్ అభ్యర్థిగా కాసెట్టి కళ్యాణి నామినేషన్...బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరఫున ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బీసీ చేనేత మహిళ, పార్టీ సీనియర్ నాయకురాలు కాసెట్టి కళ్యాణి నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ, బీసీలు, మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యంగా బీఎస్పీ పనిచేస్తోందన్నారు. ధర్మవరంలో ఇటీవల జరిగిన ఘర్షణలపై సమగ్ర విచారణ జరిపిబాధ్యులపై చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీలు ఘర్షణలకు తావివ్వకుండా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరారు. చేనేత కార్మికులసంక్షేమం,మహిళలకుప్రాతినిధ్యం, పట్టణ అభివృద్ధికి బీఎస్పీ కృషి చేస్తుందని తెలిపారు.

# పార్టీని నమ్ముకున్న వ్యక్తికి చైర్మన్ టికెట్ కట్టబెట్టిన అధిష్టానం

- టీడీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా షేక్ సమీరా ఫైనల్
- అట్టహాసంగా పలు వార్డులకు నామినేషన్లు వేసిన టీడీపీ సభ్యులు



**కదిరి,అక్టోబర్ 17 మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీని సామాన్య కార్యకర్త నుంచి పార్టీకి కష్టపడి పని చేస్తూ పట్టణంలో అందరి నోట వినిపిస్తున్న మున్సిపల్ చైర్మన్ టీడీపీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ సతీమణి షేక్ సమీరా పేరును పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా ఇదే పట్టణంలో ఒకప్పటి మున్సిపల్ చిరు ఉద్యోగిగా ఉన్న డైమండ్ ఇర్ఫాన్ కు అదే మున్సిపల్ కార్యాలయానికి చైర్మన్ టికెట్ లభించడంతో ఒక పక్కన పట్టణ కార్యకర్తలతో పాటు కుటుంబ సభ్యులు ఉత్సాహం రెట్టింపైనట్లు తెలిపారు. ఏది ఏమైనా పార్టీ నన్ను నమ్మి చైర్మన్ సీట్ కేటాయించడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ అవకాశాన్ని కల్పించిన స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్‌కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా పట్టణంలో పలు వార్డులకు టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి నామినేషన్లు వేయడం జరిగింది. చైర్మన్ రేస్లో టిడిపి, వైసిపి టికెట్లు ఫైనల్ కావడంతో పట్టణ ప్రజలు ఎవరికి అదృష్టాన్ని కల్పిస్తారు వేచి చూడాలి.



# మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కర్నాటక పోలీసులతో ప్రత్యేక సమావేశం

## – మడకశిర పి అండ్ ఇ సీఐ మురళికిషోర్



**మడకశిర, అక్టోబర్ 17,మనంన్యూస్:** ఇదేనెల28న జరగనున్న మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కర్నాటక రాష్ట్ర పోలీసులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం మురళికిషోర్ తెలిపారు. మడకశిర పట్టణంలో మడకశిర ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసు స్టేషన్ లో కర్నాటక రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అధికారులతో అంతర రాష్ట్ర పోలీసుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మురళి కిషోర్ మాట్లాడుతూ మడకశిర మున్సిపల్ ఎన్నికలు, జడ్పీటీసీ ఎంపీటీసీ,గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం సరఫరా, అమ్మకాలు అడ్డుకట్ట వేసే దానిలో భాగంగా కర్నాటక రాష్ట్ర ఎక్సైజ్ అధికారులతోఅంతర్రాష్ట్ర సమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో అక్రమ మద్యం రవాణా, కల్తీకల్లు విక్రయాల నియంత్రణ, సరిహద్దు నేరాల కట్టడి, పాత నేరస్తుల అరెస్టు, నిందితుల సమాచారం మార్పిడిపై చర్చించారు. అక్రమ కార్యకలాపాలపై ఇరు రాష్ట్రా అధికారులు సమన్వయంతో ప్రతి నెల సంయుక్త దాడులు నిర్వహించాలని ఈసమావేశంలో నిర్ణయించడం జరిగిందని సీఐ తెలిపారు. ఈ సమావేశంలో మడకశిర ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం .మురళీ కిషోర్,తో పాటు కర్నాటక ఎక్సైజ్ శాఖ పోలీసు అధికారులు,మడకశిర ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం .శంకర్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ఏ .అనిల్ కుమార్ , కానిస్టేబుల్ వి.చౌడయ్య బాబు, కె .చందన తదితరులు పాల్గొన్నారు.



# మీ కలల ఇంటికి... ఎస్బిఐ అండ

▪ ఘనంగా ఎస్‌బిఐ మెగా ప్రాపర్టీ ఎక్స్ పో కార్యక్రమం ప్రారంభం ▪ ముఖ్యఅతిథిగా డి జే యం వి హేమ







**ఆత్మకూరు అక్టోబర్ 17 మనంన్యూస్ :** ప్రజల తమ కలల ఇంటికి... ఎస్బిఐ వ్యవస్థ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కర్నూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ అమరావతి సర్కిల్ కు చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమ అన్నారు శనివారం అనంతపురంలో కమ్మ భవన్ లో ఇండియా( ఎస్బిఐ) అనంతపురం రీజినల్ బిజినెస్ ఆఫీస్ అనంతపురం మెయిన్ బ్రాంచ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా ప్రాపర్టీ ఎక్స్ పో కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా డి జే యం హేమ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు సొంత ఇంటి కలను సాకారం చేసుకు నేందుకు అవసరమైన ఆర్థిక సహకారం రుణ సమాచారాన్ని అందించడం ఎక్స్ పో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు సొంత ఇంటిని కొనుగోలు చేయాలనుకునేవారు ఇల్లు నిర్మించుకోవాలనుకునేవారు అపార్ట్మెంట్లు స్థిరా స్తులు కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్నవారు ఎస్బిఐ సేవలను వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు వడ్డీ రేట్లు ప్రజలకు అనుగుణంగా ఉంటాయన్నారు అనంతరం 25 మంది ప్రముఖ బిల్డర్ల స్టాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి నగరంలో పేరు ఉన్న బిల్డర్లు తమ స్టాళ్లను ఏర్పాటు చేసి వివిధ రకాల నివాస గృహాలు అపార్ట్మెంట్లు ఇతర స్థిరాస్తి ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను సందర్శకులకు అందించారు గృహ కొనుగోలుదారులు పలు ప్రాజెక్టులను పరిశీలించి తమకున్న బడ్జెట్ కు అనుగుణంగా ఆస్తిని ఎంపిక చేసుకునేఅవకాశం కల్పించారు ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రాంతీయ మేనేజర్ శశిధర్ ఆర్ ఎస్ ఎస్ ఎం ఈ సిసి అనంతపురం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్ బాబు హెచ్ ఎల్ ఎస్ టి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అమర్నాథ్ తదితర బ్యాంక్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సన్నిధిలో చేతన్ చిరాగ్ పుట్టు వెంట్రుకల మహోత్సవం

– మొక్కుబడి తీర్చుకున్న ఆర్ ఎస్ కె ఇంచార్జి పల్లపు రాజేష్ బాబు కుటుంబ సభ్యులు

**మడకశిర, అక్టోబర్ 17,మనంన్యూస్:** కర్నాటకలోని పావగడ తాలూకా పాలకుంట గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సన్నిధిలో హిందూపురం ఆర్ ఎస్ కె ఇన్చార్జ్ పల్లపు ఎన్. రాజేష్ బాబు వారి సోదరుడు తేజస్విని షణ్ముఖ సుందర్ దంపతుల కుమారుడు చేతన్ చిరాగ్ పుట్టు వెంట్రుకల మహోత్సవంను శనివారం భక్తిశ్రద్ధలతో, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో చిన్నారి అవ్వాతాతలు శాంతమ్మ, నారాయణప్ప, జయంతి, సీతారామప్ప, డాక్టర్ కుసుమ, ప్రవీణ్ కుమార్ తదితర కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలునిర్వహించి,చిన్నారి చేతన్ చిరాగ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలనివారుప్రార్థించారు.అమ్మవారిఆశీస్సులతో చిన్నారిభవిష్యత్తు ఉజ్వలంగా ఉండా లని వారు ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుక ఆలయ ప్రాంగణంలో భక్తిమయ వాతావరణాన్ని నింపింది. చిన్నారికి అందరూ తమ ఆశీస్సులు అందజేశారు



## నిన్న రక్తపుటేరులు.. నేడు ప్రశాంతంగా నామినేషన్లు!

ధర్మవరంలో పటిష్ట పోలీసు బందోబస్తు.. ఎస్పీ నిరంతర పర్యవేక్షణ




**ధర్మవరం అక్టోబర్ 17 మనంన్యూస్ :** ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజు శుక్రవారం ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకుని, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో రెండో రోజు శనివారం పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ధర్మవరం మున్సిపల్ కార్యాలయం, బీఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పర్యవేక్షణలో అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు, ఎస్ఐలు, ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ, ప్రజలు గుంపులుగా గుమిగూడకుండా చర్యలు చేపట్టారు. సాంకేతిక నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించారు.తొలి రోజు ఉద్రిక్తతల నేపథ్యంలో రెండో రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడంతో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఇదే తరహా పటిష్ట భద్రతను మున్సిపాలిటీ లోని 48 వార్డుల్లో పోలింగ్ సమయంలోనూ కొనసాగించాలనిపట్టణ ప్రజలు, ఓటర్లు కోరుతున్నారు.




## ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పీఠంపై దంపతులు నామినేషన్...!

▪ బరిలో నిలిచేది ఎవరూ...? ▪ వైఎస్సార్‌సీపీ తరపున కాచర్ల లక్ష్మి, కాచర్ల ఆంజనేయులు నామినేషన్లు

**ధర్మవరం అక్టోబర్ 17 మనంన్యూస్ :** ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవి కోసం భార్యాభర్తలు నామినేషన్లు దాఖలు చేయడం పట్టణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, ఆమె భర్త కాచర్ల ఆంజనేయులు (అంజి) శనివారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్లు సమర్పించారు.గతంలో కాచర్ల లక్ష్మి 2023 జూన్ 8 నుంచి 2026 వరకు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహించారు. తాజాగా మరోసారి చైర్మన్ పదవిని దక్కించుకునే లక్ష్యంతో ఆమె నామినేషన్ దాఖలు చేయగా, అదే పదవికి ఆమె భర్త కాచర్ల ఆంజనేయులు సైతం నామినేషన్ వేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆ కుటుంబానికి చైర్మన్ పదవిని కేటాయించిన నేపథ్యంలో, ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో దంపతులిద్దరూ బరిలోకి దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మున్సిపల్ చైర్మన్ స్థానానికి నామినేషన్లు వేయడంతో ధర్మవరం రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. నామినేషన్ల పరిశీలన, తదుపరి ఎన్నికల పరిణామాలపై రాజకీయ వర్గాలు దృష్టి సారిస్తున్నాయి. చివరకు చైర్మన్ అభ్యర్థిగా భార్య లేదా భర్త పోటీలో నిలుస్తారన్నదే ఆసక్తిగా మారింది.



## మడకశిర జనసేనపార్టీ చైర్మన్ అభ్యర్థిగా ఆవుల శ్రీనివాస్

నేడు నామినేషన్ దాఖలుకు భారీ ఎత్తున జన సమీకరణకు ముమ్మర ప్రయత్నాలు



**మడకశిర, అక్టోబర్ 17,మనంన్యూస్:** ఇదే నెల 28న జరగనున్న మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మడకశిర జనసేన పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థిగా బోయ సామాజిక వర్గంనకు చెందిన ఆవుల శ్రీనివాస్ నేడు ఆదివారం నామినేషన్ దాఖలు చేసేందుకు భారీ ఎత్తున జనసమీకరణకుముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెల్సింది. 2024లో జరిగిన సాధారణ ఎన్నికల్లో టిడిపి, జనసేన, బీజేపీ మూడు పార్టీలు కలిసి కూటమి అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పోటీ చేసి గెలుపొందిన విషయం తెల్సిందే. అప్పటి నుండి ఇప్పటి వరకు మూడు పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో నగరపంచాయతీ ఎన్నికల్లో మడకశిర చైర్మన్ అభ్యర్థి స్థానం పార్టీ అధిష్టానం జనసేన పార్టీకి కేటాయించిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో జనసేన చైర్మన్ అభ్యర్థిగా ఆవుల శ్రీనివాస్‌నేడు ఆదివారంతన నామినేషన్ దాఖలు చేసేందుకు భారీ ఎత్తున జన సమీకరణ చేసే దానిలో నిమగ్నులైనట్లు సమాచారం.

## కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శిగా భూపాలం సతీష్ బాబు



**అనంతపురం అక్టోబర్ 17 మనంన్యూస్ :** భారత ప్రభుత్వంచే గుర్తించబడిన కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనంతపురం నగరానికి చెందిన భూపాలం సతీష్ బాబు ఎంపికయ్యారు. అనంతపురం జిల్లాకు చెందిన సతీష్ బాబు గత మూడు దశాబ్దాలుగా వినియోగదారుల సేవతో పాటు పత్రికా రంగంలో పనిచేస్తున్నారు. ఆయన చేస్తున్న అవిరళ కృషిని గుర్తించిన కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ అనంత శర్మ భూపాలం సతీష్ బాబును జాతీయ కార్యదర్శిగా నియమించినట్లు ఆయనకు పంపిన నియామకపు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. భూపాలం సతీష్ బాబు గతంలో ఆంధ్రప్రదేశ్ సీసీఐలో కార్యదర్శిగా, జాతీయస్థాయి క్రమ శిక్షణ గ్రూపులో సభ్యులుగా, సంయుక్త కార్యదర్శి గా పనిచేశారు.కాగా ఇటీవల జైపూర్ లో జరిగిన సి సి ఐ జాతీయ సమావేశంలో సతీష్ బాబును జాతీయ ప్రధాన కార్యదర్శిగా సభ్యులు ఎన్నుకున్నారు.ఆ నియామక పత్రాన్ని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ శివ దయాల్ సైని ద్వారా డాక్టర్ అనంత శర్మ అనంతపురంలోని భూపాలం సతీష్ బాబుకుపంపారు. ఈసందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన డాక్టర్ అనంతశర్మకు, ప్రస్తుత ప్రెసిడెంట్ సెల్వ రాజు, ప్రీతి పాండ్యా,కన్స్యూమర్ కాన్‌ఫెడరేషన్ రేషన్‌ఆఫ్ఇండియాజాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు.వారినమ్మకాన్ని వమ్ముచేయకుండా వినియోగదారుల సేవలో తాను మరింత ముందు కెళతానని సతీష్ బాబు తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**- అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గం పట్టణాలలో 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలులో ఉన్నందున ర్యాలీలు, ధర్నాలు, సభలు నిషేధం - జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం, అక్టోబర్ 17 మనం బ్యూరో :** అనంతపురం నగరంతో పాటు తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు,కళ్యాణదుర్గం,రాయదుర్గం పట్టణాలలో ప్రస్తుతం 30 పోలీస్ యాక్టు మరియు 144 సెక్షన్ పూర్తిగా అమల్లో ఉన్నాయని ఎస్పీ పి.జగదీష్ వెల్లడించారు.ముఖ్యమైన హెచ్చరికలు, మార్గదర్శకాలు : ర్యాలీలు, సభలపై నిషేధం : చట్టప్రకారం అమల్లో ఉన్న ఈ నిబంధనల దృష్ట్యా, ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించ చడానికి గానీ, ఐదుగురికి మించి గుంపులుగా గుమిగూడటానికి గానీ వీలులేదని స్పష్టం చేశారు.ఉల్లంఘిస్తే కఠినచర్యలు:నిబంధనలనుఉల్లంఘించి శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నించే ఎవరినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజల సహకారం అవసరం : జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, యువకులు మరియు ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మండలంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది



**బత్తలపల్లి, అక్టోబర్ 17 మనంన్యూస్ :** ప్రాదేశిక, పంచాయతీ ఎన్నికల నియమావళి విడుదలైనందున, బత్తలపల్లి మండలంలో నవంబర్ 14, 2026 నుండి డిసెంబర్ 5, 2026 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి(మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ) అమల్లో ఉంటుందని బత్తల పల్లి ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అధికారి ఎస్ .రామమోహన్‌నాయుడు పేర్కొ న్నారు. శనివారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ అన్నీ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నియమాలను తప్పక పాటిం చాలన్నారు. కుల, మత, ప్రాంతీయ వైషమ్యాలు రేకెత్తించడం మరియు ప్రార్థనా మందిరాలలో ప్రచారం చేయడం పూర్తిగా నిషేధం. ప్రభుత్వ భవనాలపై జెండాలు, పోస్టర్లు ఏర్పాటు చేయకూడదు. బహిరంగసభలు, ర్యాలీలు లౌడ్ స్పీకర్ల వినియోగానికి అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి, ఓటర్లకు నగదు, మద్యం లేదా బహుమతులు ఆశచూపించడం చట్టరీత్యా తీవ్ర నేరం. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ ఈ నియమాలను పాటించి సహకరించాలన్నారు.

## గొల్లపల్లి రిజర్వాయర్ వద్దకు వెళ్లొద్దు

- చెరువులు, నీటి కుంటల్లో ఈతకు దూరంగా ఉండాలి

- దసరా సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దార్



**పెనుకొండ అక్టోబర్ 17 మనంన్యూస్ :** దసరా సెలవుల నేపథ్యంలో పిల్లలు, పెద్దలు నీటి వనరుల వద్దకు వెళ్లి ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని పెనుకొండ తహశీల్దార్ సూచించారు. పెనుకొండ మండలం దుద్దే బండ మజరా గ్రామ పరిధిలోని గొల్లపల్లి రిజర్వాయర్ ప్రస్తుతం పూర్తిస్థాయి నీటితో నిండి ఉన్నందున, రిజర్వాయర్ వద్దకు ఈత కొట్టడానికి వెళ్లరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రిజర్వాయర్‌ను సందర్శించే వారు నీటికి దగ్గరగా వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెనుకొండ మండల పరిధిలోని చెరువులు, నీటి కుంటలు, ఇతర నీటి వనరుల వద్ద కూడా ఈతకు వెళ్లకూడదనిస్పష్టం చేశారు.దసరా సెలవుల్లో పిల్లలు సరదా కోసం చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారిని నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఈ సూచనలు పాటించాలని, ప్రమాదాలు జరగకుండా సహకరించాలని తహశీల్దార్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంపీటీసీ లజాబితాలను సిద్ధం చేయండి

**గుడిబండ అక్టోబర్ 17 మనంన్యూస్ :** మండలవ్యాప్తంగా 16 పంచాయతీ లోను రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎంపీటీసీలుగా పోటీ చేసే అభ్యర్థుల జాబితాలను సిద్ధం చేసుకుని ఆయా పంచాయతీల నాయకులు మండల కేంద్రమైన గుడిబండ లోని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు న్యాయవాది శివకుమార్ ఇంటి దగ్గరకు తీసుకురావాలని మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ క్లస్టర్ ఇంచార్జీలు బాలేపల్లి రాజు చిత్రశేఖర్ యాదవ్ తెలిపారు. ఆయా పంచాయతీల్లో ఎంపీటీసీగా పోటీ చేసి సమర్థవంతమైన నాయకున్ని ఎంపిక చేసి అలాంటి వారి జాబితాను అన్ని పంచాయతీల నుండి తయారుచేసి తమకు అందజేయాలని వారు కోరారు. అదేవిధంగా గ్రామాల్లో ఎంపిక చేసిన అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రతి పంచాయతీ లోనూ పసుపు జెండా ఎగరవేయడానికి కృషి చేయాలని వారు కోరారు.





# దసరా సెలవుల్లో అప్రమత్తం.. పిల్లల భద్రతే ప్రధానం

▪ చెరువులు, కాలువల వద్దకు చిన్నారులను ఒంటరిగా పంపొద్దు ▪ గోరంట్ల తహసీల్దార్ మధు నాయక్ విజ్ఞప్తి



**గోరంట్ల అక్టోబర్ 17 మనం న్యూస్ :** దసరా పండుగ సెలవుల నేపథ్యంలో చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని గోరంట్ల మండల తహసీల్దార్ మధు నాయక్ విజ్ఞప్తి చేశారు. సెలవుల సమయంలో పిల్లలు ఆటపాటలతో ఆనందంగా గడిపే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలు చెరువులు, కాలువలు, నీటి కుంటలు, ఇతర నీటి వనరుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. చిన్నారులను ఒంటరిగా బయటకు పంపకుండా, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. నీటి వనరుల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున పిల్లలకు తగిన అవగాహన కల్పించడంతో పాటు, ముందస్తు జాగ్రత్తలు పాటించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పండుగ ఆనందం.. కుటుంబాలకు చిరునవ్వులు పంచాలి కానీ, అజాగ్రత్త కారణంగా విషాదం మిగలకూడదు అని తల్లిదండ్రులు గుర్తించాలని సూచించారు. పిల్లల భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే ప్రమాదాలను నివారించవచ్చునితెలిపారు.గోరంట్ల మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, ప్రమాదాల నివారణకు సహకరించి దసరా పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపు కోవాలని తహసీల్దార్ మధు నాయక్ విజ్ఞప్తి చేశారు.

# అనంతపురం నగరపాలక సంస్థ నామినేషన్లు ప్రశాంతం

▪ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -2026 ▪ 2వ రోజు నామినేషన్ల స్వీకరణ వివరాలు: 192 నామినేషన్లు నమోదయ్యాయి




**అనంతపురం, అక్టోబర్ 17 మనంన్యూస్ :** సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026లో భాగంగా రెండవ రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో మొత్తం 192 నామినేషన్లు దాఖలయ్యాయి .మేయర్ పదవికి రెండవ రోజు స్వీకరించిన నామినేషన్ల వివరాలు:మేయర్ పదవికి మొత్తం 5 నామినేషన్లు స్వీకరించగా, వాటిలో స్వతంత్ర అభ్యర్థులనుంచి 3నామినేషన్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి 1 నామినేషన్, ఇతర పార్టీల నుండి 1 నామినేషన్ స్వీకరించడం జరిగింది.62 డివిజన్లకు రెండవ రోజు స్వీకరించిన నామినేషన్ల వివరాలు: అదేవిధంగా, 62 డివిజన్లకు సంబంధించి రెండవ రోజు మొత్తం 192 నామినేషన్లు స్వీకరించడం జరిగింది. పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థుల వారీగా వివరాలు ఈ విధంగా ఉన్నాయి: ఇప్పటివరకు మేయర్ పదవికి స్వీకరించిన మొత్తం నామినేషన్ల వివరాలు:ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 5 నామినేషన్లు స్వీకరించగా, వాటిలో స్వతంత్ర అభ్యర్థుల నుంచి 3 నామినేషన్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి 1 నామినేషన్, ఇతర పార్టీల నుండి 1 నామినేషన్ స్వీకరించడం జరిగింది.ఇప్పటివరకు 62 డివిజన్లకు స్వీకరించిన మొత్తం నామినేషన్ల వివరాలు: 62 డివిజన్లకు సంబంధించి మొత్తం 208 నామినేషన్లు స్వీకరించారు. పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థుల వారీగా వివరాలుఈవిధంగా ఉన్నాయి: తెలుగు దేశం పార్టీ (టీడీపీ): 113, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ): 76, భారతీయ జనతా పార్టీ (బీజేపీ): 2, జనసేన పార్టీ: 3, సీపీఐ: 2, బీఎస్పీ: 1, స్వతంత్ర అభ్యర్థులు: 11 నమోదయ్యాయి.

# జీవన జ్యోతి బీమాను సద్వినియోగం చేసుకోండి

- యూనియన్ బ్యాంకు మేనేజర్ అంజన్ కుమార్



**ముదిగుబ్బ అక్టోబర్ 17 మనంన్యూస్ :** కేంద్రం ప్రవేశపెట్టిన జీవన జ్యోతి బీమాను (పీఎంజేజేబీవై) సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముదిగుబ్బ శాఖ మేనేజర్ అంజన్ కుమార్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా చాలామంది నిరుపేద వినియోగదారులు లబ్ధిపొందారని తెలిపారు. ఈ పథకం ఉపయోగాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. 18 నుండి 50 ఏళ్ల లోపు వయసున్నవారు అర్హులన్నారు. ప్రతి సంవత్సరం రూ.436 లను నేరుగా బ్యాంకు ఖాతా నుండి చెల్లించవచ్చన్నారు. సహజ మరణం సంభవిస్తే వారసులకు రూ.2 లక్షలు పరిహారం లభిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ముదిగుబ్బకు చెందిన ముద్దిగారి నాగలక్ష్మి గుండెపోటుతో మరణించారన్నారు. ఈ పరిహారాన్ని నామినీ అయిన ఆమె సోదరి ముద్దిగారి వెంగమ్మకు రూ. 2 లక్షల బీమా పరిహారాన్ని చెక్ రూపంలో అందజేశామన్నారు. అలాగే సురక్ష బీమా (పీఎంబీఎస్ వై) పథకం ద్వారా 18 నుండి 70ఏళ్ల వరకు వారు ప్రతి ఏటా కేవలం రూ.20 వేలు చెల్లిస్తే ప్రమాదం కారణంగా మరణం సంభవిస్తే వారి వారసులకు రూ. 2 లక్షల బీమా పరిహారం పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజన్ కుమార్, డిప్యూటీ మేనేజర్ బావాజాన్, అసిస్టెంట్ మేనేజర్ మెల్విన్ బాల్రాజ్, సిబ్బంది పవన్ కుమార్, సూర్యనారాయణ, బొమ్మన్న, అరవింద్, కుప్పం సరళ పాల్గొన్నారు.

# నిన్న ఘర్షణలు.. నేడు కట్టుదిట్టమైన నిఘా...

▪ 144 సెక్షన్ అమలు.. బీఎస్ఆర్ పాఠశాల వద్ద బారికేడ్లు ▪ అల్లర్లకు తావులేకుండా నామినేషన్లు.. ధర్మవరంలో పటిష్ట భద్రత ▪ ఉద్రిక్తతల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీస్ శాఖ ▪ రాజకీయ వేడి మధ్య ప్రశాంతంగా సాగిన నామినేషన్ల ప్రక్రియ

**ధర్మవరం అక్టోబర్ 17,మనం న్యూస్ :** ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో శుక్రవారం చోటుచేసుకున్న ఘర్షణల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా రెండో రోజు నామినేషన్ల సందర్భంగా పట్టణంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఒకవైపు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగగా, మరోవైపు పట్టణంలో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు దాఖలు చేశారు.
ఘర్షణల నేపథ్యంలో పోలీసుల అప్రమత్తత…శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని బీఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద, మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అభ్యర్థులనామినేషన్ పత్రాలనులాక్కోవడం,ఇరువర్గాల మధ్య రాళ్లు రువ్వు కోవడం వంటి ఘటనలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పరిస్థితిని అదుపు లోకి తీసుకువచ్చేందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు లాఠీచార్జి చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనల్లో వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పార్టీ కార్యకర్తలు గాయపడటతో చికిత్సఅనంతరం గాయపడిన వారిని వీల్‌చైర్లలో రోడ్డుపై ప్రదర్శనగా తీసుకెళ్లడంతో పాటు పోలీస్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియకు పోలీసులు మరింత భద్రతను పెంచారు. 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ అమలు... నామినేషన్ల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. పట్టణంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్‌తో పాటు సంబంధిత పోలీస్ నిబంధనలను అమలు చేస్తూ భద్రతను కట్టుదిట్టం చేశారు. బీఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద 100 మీటర్లు, 500 మీటర్ల పరిధుల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు, జనసమూహాలపై నిఘా ఉంచారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులు,రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు చట్టానికిలోబడి వ్యవహరించాలని పోలీసులు సూచించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఘర్షణలకు దారితీసే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనిహెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## మున్సిపాలిటీల్లో నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు భద్రత

- డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల అప్రమత్తత



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 17.** జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లాలోని హిందూపురం, ధర్మవరం, పుట్టపర్తి, , పెనుకొండ, మడకశిర, కదిరి మున్సిపాలిటీ ల్లో శనివారం రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులను అదనపు ఎస్పీ, డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం కేంద్రాల్లోకి అనుమతిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, నామినేషన్ల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నామినేషన్ కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. అన్ని మున్సిపాలిటీల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. హిందూపురం డీఎస్పీ రవికుమార్ , సీఐ లు ప్రసాద్ బాబు, అబ్దుల్ కరీం, జనార్ధన్ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## మున్సిపల్ చైర్మన్ వైఎస్ ఆర్ సిపి అభ్యర్థిగా కురుబ శివ కుమార్ ఎంపిక



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 17:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనల మేరకు వైయస్సార్సీపీ హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ దీపికవేణురెడ్డి సారథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున హిందూపురం మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా ఎన్.ఏ.శివ కుమార్ ను ఎంపిక చేశారు.హిందూపురం మున్సిపల్ చైర్మన్ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా కురుబ శివ కుమార్ ఎంపిక చేస్తూ వైకాపా అధిష్టానం నిర్ణయించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలుగుదేశంపార్టీ మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి పురిడి మంజునాథ్ కు ధీటుగా అంత బలమైన అభ్యర్థి ఎన్నుకోవడం వైకాపా అధిష్టానం మంచినిర్ణయం తీసుకుందని వైకాపా శ్రేణులు భావిస్తున్నారు. అంతే కాకుండా ఇదివరలో హిందూపురం కౌన్సిలర్ గా మున్సిపాలిటీ సమస్యలపైన గళం విప్పడం శివకుమార్ కు అనుభవం ఉన్న వ్యక్తి అని పుర ప్రజలు విశ్వసిస్తున్నారు.

## స్థానిక ఎన్నికలపై చర్చించే గెలిచే అభ్యర్థుల ఎంపిక

- మండల టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం



**అమడగూరు అక్టోబర్ 17( మనంన్యూస్)** మండల కేంద్రంలోని, స్థానిక చౌడేశ్వరి కళ్యాణ,మండపంలో, కార్యకర్తల సమావేశం నిర్వహించారు శనివారం, మండల మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశంలో, ఎంపీటీసీ, సర్పంచ్, వంటి స్థానాలకు పోటీలో నిలిచే అభ్యర్థులు అనుసరించవలసిన విధి విధానాలు గురించి క్షుణ్ణంగా పరిశీలించి ఎలక్షన్లలో నిలబడే అభ్యర్థులకు ప్రతి కార్యకర్తలు, కుటమి పార్టీ నాయకులను కలుపుకొని ప్రతి ఒక్కరు స్థానిక ఎన్నికల్లో నిలబడే,అభ్యర్థులకు, సహకరించాలని మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కోరారు. అలాగే కార్యకర్తలు నాయకులు వారి వారి వర్గాలను పక్కనపెట్టి వర్గ విధాలు లేకుండా అన్ని గ్రామ పంచాయతీలలో నిలిచే అభ్యర్థులకు సహకరించి గెలిపించవలసినదిగా నాయకులు కోరారు. అభ్యర్థుల బయోడేటా ను ఎన్నికల. నియమ నిబంధనలను అనుసరించి సిద్ధం చేసుకోవాలని ఆయన అవగాహన కల్పించారు.. ఈ సమావేశంలో, మండల కన్వీనర్, గోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి,శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,కృష్ణమూర్తి, కాలే నాయక్, కుమార్ రెడ్డి, కుటమి, నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## 11వ వార్డు వైఎస్సార్సీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా జెడ్.ఎం. షాహీన్ నామినేషన్



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 17:** స్థానిక మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 11వ వార్డు వైఎస్సార్సీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా జెడ్.ఎం. షాహీన్ నామినేషన్ దాఖలు చేశారు. శనివారం తన కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నామినేషన్ కేంద్రానికి చేరుకున్న ఆమె ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.
ఈ సందర్భంగా జెడ్.ఎం. షాహీన్ మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ నాయకత్వం సహకారంతో 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. వార్డు ప్రజల ఆశీస్సులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.కౌన్సిలర్‌గా అవకాశం కల్పిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డులోని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ టిడిపి అభ్యర్థిగా పురిడి మంజునాథ్ నామినేషన్ దాఖలు



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 17:** హిందూపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పురిడి మంజునాథ్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఎంజీఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో ఎన్నికల అధికారి వి. మల్లికార్జునకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ, హిందూపురం మున్సిపాలిటీ ఓటర్లు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తే పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. మంజునాథ్ అభ్యర్థిత్వంపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. అందరినీ కలుపుకొని వెళ్లే వ్యక్తిత్వం ఆయన సొంతమని, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తారని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి. నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ డి. రమేష్‌కుమార్‌తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించాలి

- పారా లీగల్ వాలంటీర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఎడిజే



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబరు 17.**ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించేందుకు పారా లీగల్ వాలంటీర్లు కృషి చేయాలని ఆదనపు జిల్లా జడ్జి వి.వెంకటేశ్వరరావు సూచించారు. ఇటీవల నియమితులైన 25 మంది పారా లీగల్ వాలంటీర్లకు శనివారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు తరచూ సమావేశాలను నిర్వహించి ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాల గురించి తెలియజేయాలన్నారు. న్యాయస్థానాల ద్వారా పేదలకు అందుతున్న న్యాయ సహాయం వివరాలను కూడా తెలియజేయాలని సూచించారు. అంకితభావంతో ప్రజల్లో చట్టాలపై విశ్వాసం పెంచడంతోపాటు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పారా లీగల్ వాలంటీర్లపై ఉంటుందన్నారు. సామాజిక రుగ్మతలు, అన్యాయం జరిగిన సమయంలో న్యాయం పొందేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సిబ్బంది రాజా, నాయక్, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్ల దాఖలాలు



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 17:** హిందూపురం పట్టణంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు మందకొడిగా సాగింది. మున్సిపల్ చైర్మన్ టిడిపి అభ్యర్థిగా పిఎస్ మంజునాథ్ నామినేషన్ దాఖలు చేశారు. ఇదేవిధంగా టిడిపి వైసిపి కమ్యూనిస్టు పార్టీ. కాంగ్రెస్ బిజెపి పార్టీల తరపున 53 మంది కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. నియమ నిబంధనలమేరకు నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

మున్సిపల్ కార్యాలయం. ఎంజీఎం హైస్కూల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియ కేంద్రాలను ఆర్డిఓ క్షుణంగా పరిశీలించి ఇంతవరకు ఎంతమంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారన్న విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి తరపున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పిఎస్ మంజునాథ్ విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా తమ కుటుంబం టిడిపి వెన్నంటే ఉంటూ టిడిపి బలోపేతానికి ఎంతగానో కృషి చేసిందన్నారు. తమ కుటుంబం టిడిపికి చేసిన కష్టానికి ఫలితంగా తమను మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేయడం చాలా సంతోషమని చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక కోసం కృషిచేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. నారా లోకేష్ స్థానిక టిడిపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా వైసీపీకి చెందిన పలువురు కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. 7 వార్డ్ వైసిపి కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ రిహానా.8 వార్డ్ వైసిపి కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ దాదా పీర్ (గుడ్డం దాదు) 36 వార్డ్ వైసిపి కౌన్సిలర్ అభ్యర్థిగా షబియా భాను.35 వార్డ్ వైసిపి కౌన్సిలర్ అభ్యర్థిగా ఫర్జానా నామినేషన్ దాఖలు చేశారు.

## చీకట్లో శింగనమల క్రాస్..

- వీధిలైట్లు వెలగక అంధకారంలో ప్రధాన కూడలి



**శింగనమల అక్టోబర్ 17 మనం న్యూస్:** అనంతపురం నుంచి శింగనమల కు వచ్చే మహిళల ప్రయాణికుల ఇబ్బందులు
శింగనమల మండలం నుంచి అనంతపురం వెళ్లే క్రాస్ లో సాయంత్రం చీకటి పడితే చాలు..శింగనమల క్రాస్ వద్ద ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం నుంచి సింగనమలకు వచ్చే ప్రయాణికులు క్రాస్ వద్ద దిగాలంటేనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా మహిళలు చీకట్లో ఒంటరిగా వెళ్లేందుకు భయపడుతున్నారని చెబుతున్నారు. క్రాస్ పరిసరాల్లో వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో అంధకారం నెలకొంటోందని, దీంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొంటున్నారు. మరవకొమ్మ క్రాస్ నుంచి సింగనమలకు వెళ్లే రహదారిపై కూడా వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సంబంధిత అధికారులు స్పందించాలని, క్రాస్ వద్ద, రహదారి వెంట పనిచేయని వీధిలైట్లను వెంటనే మరమ్మతు లు చేయాలన్నారు. అధికారులారా.. ప్రజల ఇబ్బందులు మీ దృష్టికి రావాలంటే ఏదైనా అవాంఛనీయ ఘటన జరగాలా ముందుగానే స్పందించి శింగనమల క్రాస్, మరొకమ్మ క్రాస్ రహదారిపై వెలుగులు నింపండి సారూ అంటూ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దుర్గమ్మ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరి దేవి



**అమడగురు అక్టోబర్ 17 (మనం న్యూస్):** మండల కేంద్రంలోశరన్నవరాత్రి ఉత్సవాలు 7వ రోజు శని వారం అత్యంత ఘనంగా కొనసాగాయి. స్థానిక గ్రామ దేవత చౌడేశ్వరి దేవి ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి సుందరంగా పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి అమ్మవారు దుర్గమ్మ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో పూజలు జరిపి అమ్మవారి అనుగ్రహం పొందారు. సౌందర్య లక్ష్మీ ,మహాలక్ష్మి రావమ్మా నామ అని స్మరణలు చేశారు.

ఐశ్వర్య ప్రదాయిని: మహాలక్ష్మి దేవిని ధనం, సంపద, ఐశ్వర్యాలకు అధిదేవతగా కొలుస్తారు. ఈ తల్లిని పూజిస్తే ఆర్థిక ఇబ్బందులు తొలగు తాయని నమ్మకం. అష్టలక్ష్మి స్వరూపిణి: ఆదిలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, వీరలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి అనే ఎనిమిది రూపాల్లో భక్తులను అనుగ్రహిస్తుంది. సౌభాగ్య దేవత:. మహిళలు ఈ అమ్మవారిని పూజించడం వల్ల కుటుంబంలో సుఖశాంతులు, సౌభాగ్యం, ఐకమత్యం వృద్ధి చెందుతాయని ప్రతీతి. విష్ణు పత్ని: శ్రీ మహావిష్ణువు హృదయంలో కొలువై ఉండే ఈ తల్లి, ధర్మాన్ని రక్షించే శక్తికి ప్రతీక. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊపందుకున్న మునిసిపల్ ఎన్నికలకు నామినేషన్ల పర్వం

**– రెండో రోజు భారీగా నామినేషన్లు దాఖలు.**



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 17:** హిందూపురం పురపాలక సంఘం ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం రెండో రోజు శనివారం ఊపందుకుంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్రులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. రెండో రోజు మొత్తం 66 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా పురిడి మంజునాథ్ తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అలాగే 6వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ ఫజల్ రెహమాన్ ఎంజీఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. మున్సిపల్ ఎన్నికల కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయం, ఎంజీఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో శనివారం నామినేషన్ల సందడి నెలకొంది. అభ్యర్థులు తమ ప్రతిపాదకులు, మద్దతుదారులతో నామినేషన్ కేంద్రాలకు చేరుకుని పత్రాలను సమర్పించారు.ఎన్నికల అధికారి వి. మల్లికార్జున వెల్లడించిన వివరాల ప్రకారం రెండో రోజు బీఎస్పీ నుంచి 1, బీజేపీ నుంచి 3, కాంగ్రెస్ నుంచి 1, టీడీపీ నుంచి 32, వైకాపా నుంచి 21, జనసేన నుంచి 5, స్వతంత్రులుగా 3 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తంగా 66 నామినేషన్లు సమర్పించినట్లు అధికారులు తెలిపారు. రెండో రోజు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు కావడంతో హిందూపురం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మరింత ఊపందుకుంది.

## జలకళ ప్రాధాన్యతను సంతరించుకొన్న భద్ర కుంట



**కుందుర్పి అక్టోబర్ 17 మనం న్యూస్ :** ఇటీవల స్వల్పంగ వర్షాలు కురసడంతో మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన భద్రకుంటకు జల కళ ప్రాధాన్యతను సంతరించుకుంది అనడంలో సందేహం లేదు. ఈ ఏడాది ఎల్ నీ ఓ ప్రభావంతో వర్షాలు లేమితో కుంటలు, చెరువులు ఎటు చూసినా ఎండిపోయాయి. తద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో గ్రామాలలో గ్రామాల ప్రజలకే నీటి ఎద్దడితో దాహార్తిని తీర్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడ్డారు. ధరణిలో పాతాళంలో తనువులేక భూతాపం వేడిమితో ఉష్ణోగ్రత వేడిని ప్రజలు భరించలేక పోయారు. అలనాడు మన పూర్వీకుల కాలంలోనే కుందుర్పికీ గ్రామ చివరన భద్ర కుంటను నిర్మించారు. ఖరీఫ్ సీజన్లో అసలు వర్షాలు లేని కారణంతో రైతన్నల పంటల సైతం సాగుకు నోచుకోలేదు. ఈ కుంటలో నీరు నిల్వ లేక మూగ జీవాలు, మేకలు గొర్రెలు ,ఆవులు ,బర్రె గొడ్లు,ఎనుములు తాగునీటి దాహార్తి తీర్చుకోవడానికి తల్లిడల్లి పోయాయి. ప్రస్తుతం వర్షాలు రెండు మూడు విడతల వర్షం కురువగా గ్రామంలో కురిసిన వర్షం నీరును కుంటలోకి చేరింది.దింతో మూగ జీవాలు కోసం నీటి దాహార్తిని తీర్చేందుకు దోహదం చేస్తుంది.ఈ కుంట చుట్టూ ప్రక్కల ఉన్న బావులు,బోరు బావులు నగరితోట,నరసప్ప బావి, దొసకాయ దొణ , బ్రహ్మణుల కొలను,విటికి భూగర్భ జలాలు పెంపుకు ఊరటకలగించడానికి, రజకులుకు, గ్రామస్తులకు గుడ్డలు శుభ్రం చేయడానికి, గ్రామ ఆదాయ వనరులు సమకూరుడానికి, వేసవిలో ఈకుంటలోని వండ్రమట్టిని రైతులు ట్రాక్టర్ లుచే పొలం మెరుగుకు తరలింపుకు కుంట ఉపయెగపడేది. భద్రకుంటలో నీరులోకి చేపలు వేసి పెంపకంకు వేలం పాట పెద్దలు నిర్వహించేవారు.దింతో గ్రామానికి ఆదాయం వనరులు సమకూరుడానికి దోహదం చేసేది. గత పది ఏళ్ల క్రితమే అధిక వర్షతాకిడికి ఆనకుంట కట్ట మధ్యలో రాళ్ళు కోతకు గురైంది.కట్ట మర్మత్తులుకు నేటికీ నోచు కోలేదు.ఏదిఏమైన ఈ భద్రకుంట నీరు చేరే కాలువకు పూడికలు తీసేలా మర్మత్తులు చేసేలా చర్యలు తీసుకొనివుంటే కుంటలోకి మరింత నీరు పుష్కలంగా చేరుతుందని ఆ గ్రామస్తులు కోరారు.

# నైపుణ్యంతో స్వావలంబన.. సేవతో సార్థకత

**-పుట్టపర్తిలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో 24 మంది మహిళలకు ఉచిత శిక్షణ పూర్తి**

**-ట్యాలీ, జీఎస్టీతో పాటు ఆధ్యాత్మిక విలువల్లోనూ తర్ఫీదు.. మహిళా సాధికారతకు సరికొత్త బాట!**



**పుట్టపర్తి, అక్టోబర్ 17 మనం న్యూస్:** మహిళలు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి.. ఆర్థికంగా స్వావలంబన సాధించాలి.. సేవా భావంతో సమాజ అభ్యున్నతిలో భాగస్వాములు కావాలి..! ఈ లక్ష్యాలతో ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చేపట్టిన 'స్కిల్ టు సేవ' కార్యక్రమం మహిళా సాధికారతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఇందులో భాగంగా పుట్టపర్తిలో నిర్వహించిన 38 రోజుల 'శ్రీ సత్యసాయి ట్యాలీ విత్ జీఎస్టీ' ఉచిత శిక్షణ కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. మొత్తం 24 మంది మహిళలు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని నైపుణ్య ధ్రువపత్రాలను అందుకున్నారు. ఉపాధికి అవసరమైన వృత్తి నైపుణ్యాలతో పాటు ఆధ్యాత్మిక విలువలను అలవర్చుకోవడం ఈ కార్యక్రమంలో విశేషంగా నిలిచింది. శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ సేవల్లో భాగంగా నిర్వహించిన ఈ శిక్షణలో మహిళలకు అకౌంటింగ్, ట్యాలీ, జీఎస్టీ అంశాలపై అవగాహన కల్పించారు. వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు వేద పఠనం, భజనల ద్వారా ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేలా శిక్షణ ఇచ్చారు. ముగింపు కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలు వేద పఠనం చేస్తూ, భజనలు ఆలపిస్తూ అతిథులను ఆకట్టుకున్నారు. 38 రోజుల పాటు తాము నేర్చుకున్న నైపుణ్యాలతో పాటు ఆధ్యాత్మిక సాధనను భగవాన్ శ్రీ సత్యసాయి బాబాకు సమర్పించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగింపు కార్యక్రమానికి శ్రీ సత్యసాయి సేవా సంస్థల జాతీయ సేవా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, జాతీయ మహిళా సేవా కోఆర్డినేటర్ శశిబాల, జాతీయ జాయింట్ సేవా కోఆర్డినేటర్ ఎస్.ఆర్. చంద్రశేఖరన్, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. లక్ష్మణరావు, లీడ్ బ్యాంక్



మేనేజర్ ఫణీంద్రకుమార్, కెనరా బ్యాంక్ ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ శాంతిప్రియ, రాష్ట్ర యువజన కోఆర్డినేటర్ గౌతం, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ఇన్‌ఛార్జి నాగప్రసాద్ అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. లక్ష్మణరావు మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు వివిధ వృత్తుల్లో సుమారు 20 వేల మందికి శిక్షణ అందించినట్లు తెలిపారు. వారిలో అనేక మంది శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలను పొందుతున్నారని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి మార్గాలను చూపడంతో పాటు వారిలో సేవా భావాన్ని పెంపొందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని వివరించారు.జాతీయ సేవా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, శిక్షణ పొందిన మహిళలతో మాట్లాడటం ఆనందంగా ఉందని తెలిపారు. నేర్చుకున్న నైపుణ్యాలను నిరంతరం అభ్యసిస్తూ, భవిష్యత్తులో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జాతీయ మహిళా సేవా కోఆర్డినేటర్ శశిబాల మాట్లాడుతూ, వృత్తి నైపుణ్యాలతో పాటు ఆధ్యాత్మిక విలువలను నేర్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ ఫణీంద్రకుమార్, ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ శాంతిప్రియ మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మరిన్ని శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 24 మంది మహిళలకు కోటేశ్వరరావు, శశిబాల, లక్ష్మణరావు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శిక్షణార్థులకు 24 సాయి కనెక్ట్ పరికరాలను అందించారు. నవంబర్‌లో నిర్వహించనున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మదిన సేవా కార్యక్రమాల్లో పాల్గొని సేవలందించాలనే ఆకాంక్షను శిక్షణ పొందిన మహిళలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లక్ష్మి, సుబ్రహ్మణ్యస్వామి, రాజ్‌కుమార్, రాజేంద్ర, శ్రీనివాస్, శ్రీనివాసప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి చైర్మన్ అభ్యర్థినిగా యశోద

**గుంతకల్లు, అక్టోబర్ 18 మనంన్యూస్:** గుంతకల్ మున్సిపాలిటీ టిడిపి చైర్మన్ అభ్యర్థి టిడిపి అధిష్టానం ద్వితీయ ఎంపిక లిస్టులో గుంతకల్ టిడిపి చైర్మన్ అభ్యర్థినిగా యశోద పేరును ప్రకటించారు. ఈ క్రమంలో గౌడ్ కుటుంబంలో చైర్మన్ సీటు రావడం పట్ల గౌడ్ కుటుంబ సభ్యులతో పాటు వారి అభిమానులు శ్రేయోభిలాషులు ఆనంద డోలికల్లో మునిగిపోయారు. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో తృటిలో ఎమ్మెల్యే సీటు కోల్పోయారు జితేంద్ర గౌడ్ దీంతో పాటు ఎమ్మెల్సీ పదవి కూడా ఆయనకు ఖరారు కాలేదు. ఈ నేపథ్యంలో ఎలాగైనా గుంతకల్ చైర్మన్ బిసి మహిళకు రావడంతో తమ కుటుంబ సభ్యుల్లో బరిలో నిలబెట్టాలని వారు తీవ్రంగా పోరాడారు. కడకు అధిష్టానం దిగివచ్చి మాజీ కౌన్సిలర్ పవన్ గౌడ్ భార్య యశోదకు సీటును కేటాయించారు. దీంతో తిరిగి వారి రాజకీయ కొత్త మలుపు తిరిగింది . తమకు సీటు కేటాయించడం పట్ల యశోద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## దసరా వేళ.. శిల్పారామంలో కళల సందడి

**-చిన్నారుల శాస్త్రీయ నృత్యాలు.. హరి మిమిక్రీ, మ్యాజిక్ షోతో వినోదాల విందు!**

**-రెండు రోజుల పాటు సాంస్కృతిక వేడుకలు.. ప్రజలకు శిల్పారామం ఆహ్వానం**



**పుట్టపర్తి, అక్టోబర్ 17 మనం న్యూస్:** దసరా పండుగ వేళ.. సంప్రదాయ కళలకు వేదికగా శిల్పారామం.. ప్రేక్షకులకు కనువిందు చేసే నృత్యాలు.. కడుపుబ్బ నవ్వించే హాస్య వినోదాలు.. ఆశ్చర్యపరిచే ఇంద్రజాల ప్రదర్శనలు..! పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేసేలా పుట్టపర్తి శిల్పారామంలో రెండు రోజుల పాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కళలు, వినోదాలను ఒకే వేదికపై అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమాల్లో చిన్నారుల నృత్య ప్రదర్శనలతో పాటు ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరిం చనున్నాయి. శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణప్రసాద్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆదివారం కొత్తచెరువు బాలికల ఉన్నత పాఠశాల చిన్నారులచే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నారు. సంప్రదాయ నృత్యరీతులతో చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించనుండగా, ప్రేక్షకులకు సాంస్కృతిక కళల వైభవాన్ని పరిచయం చేయనున్నారు. ఈ నెల 20వ తేదీ మంగళవారం తిరుపతికి చెందిన ప్రముఖ మిమిక్రీ, కామెడీ కళాకారుడు శ్రీ సాంబోలు హరి తన ఇంద్రజాల ప్రదర్శన (మ్యాజిక్ షో), మిమిక్రీ, హాస్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించనున్నారు. అలాగే కళాతరంగిణి, బైరెడ్డిపల్లికి చెందిన శిష్య బృందం నృత్య ప్రదర్శనలు నిర్వహించనుంది. చిన్నారుల ప్రతిభకు ప్రోత్సాహం అందించడంతో పాటు, ప్రజలకు ఆహ్లాదకరమైన వినోదాన్ని అందించేలా కార్యక్రమాలను రూపొందించారు.రెండు రోజుల పాటు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపై ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. పుట్టపర్తి పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సమేతంగా శిల్పారామానికి విచ్చేసి సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి విజయవంతం చేయాలని పరిపాలన అధికారి కృష్ణప్రసాద్ కోరారు. పండుగ సంబరాలకు కళల తోడు.. కుటుంబమంతా ఆస్వాదించే వినోదాల వేదికగా శిల్పారామం..! సంప్రదాయ నృత్యాల సోయగం నుంచి మిమిక్రీ, మ్యాజిక్ షోల్లోని వినోదం వరకు విభిన్న కళారూపాలను ఆస్వాదించే అవకాశం కల్పిస్తున్న ఈ సాంస్కృతిక వేడుకలు దసరా పండుగకు మరింత కళను తీసుకురానున్నాయి.

# రాజకీయాలకు దూరం.. సత్యసాయి బాబా సేవే నా మార్గం

**-జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు**
**-సత్యసాయి బాబా స్ఫూర్తితో ప్రజాసేవలోనే కొనసాగుతా: డాక్టర్ సాయికిరణ్**



**పుట్టపర్తి అక్టోబర్ 17 మనం న్యూస్:** రాజకీయ పదవుల కంటే సేవా మార్గమే మిన్న.. రాజకీయ అవకాశాల కంటే ఆధ్యాత్మిక స్ఫూర్తితో ప్రజలకు మేలు చేయడమే తనకు ముఖ్యమని శ్రీ భగవాన్ సత్యసాయిబాబా కుటుంబానికి చెందిన డాక్టర్ సాయికిరణ్ స్పష్టం చేశారు. ప్రస్తుతానికి రాజకీయాల్లోకి ప్రవేశించే ఆలోచన లేదని, సత్యసాయిబాబా చూపిన మార్గంలోనే తన సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తానని ఆయన వెల్లడించారు.

శ్రీ భగవాన్ సత్యసాయిబాబా చెల్లెలి మనవడైన శంకరరాజు కుమారుడు డాక్టర్ సాయికిరణ్ శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తన నిర్ణయాన్ని వెల్లడించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో తనకున్న సాన్నిహిత్యం నేపథ్యంలో జనసేన పార్టీ తరఫున రాజకీయాల్లోకి రావాలని తనకు అవకాశం కల్పిస్తామని తెలిపిన పవన్ కళ్యాణ్‌కు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.తనను గుర్తించి గౌరవించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు, తనపై అభిమానంతో రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించిన అభిమానులకు, జనసేన నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని, చూపిన అభిమానాన్ని ఎప్పటికీ గౌరవిస్తానని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టడం తన అభిమతం కాదని, శ్రీ భగవాన్ సత్యసాయిబాబా ఆశయాలు, స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రజలకు మేలు చేయడం, సేవా మార్గంలో ముందుకు సాగడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.రాజకీయాలు తనకు గమ్యం కాదని, సత్యసాయిబాబా చూపిన సేవా మార్గమే తన ప్రయాణమని డాక్టర్ సాయికిరణ్ తన ప్రకటన ద్వారా పునరుద్ఘాటించారు. తనను ఆదరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ సత్యసాయిబాబా స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయడానికే ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు.

# పట్టణంలో ఊపందుకున్న మున్సిపల్ సమరం

**- నామినేషన్లు వేసిన టీడీపీ,వైసీపీ, కాంగ్రెస్ ఛైర్మెన్ల అభ్యర్థులు**
**-పటిష్ట బందోబస్తూ నడుమ నామినేషన్ల పర్వం**

**కదిరి,అక్టోబర్17మనంన్యూస్:-** రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ పోరుకు నోటిఫికేషన్ వెలబడడంతో ప్రధాన పార్టీలైన టిడిపి,వైసిపి మరియు కాంగ్రెస్ పార్టీ కదిరి మున్సిపాలిటీకి చైర్మన్ అభ్యర్థులు శనివారం అటహాసంగా నామినేషన్లు వేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ తరపున సామాన్య కార్యకర్త నుండి పార్టీకి కష్టపడుతున్న పట్టణ పార్టీ టీడీపీ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ సతీమణి డైమండ్ సమీరా పేరును అధిష్టానం ఫైనల్ చేయగా



వెంటనే నామినేషన్ వేయడం జరిగింది.అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ వైసీపీ చైర్మన్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా సతీమణి అత్తర్ పర్వీన్ నామినేషన్ వేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరుపున ఛైర్మెన్ అభ్యర్థిగా మఠం రామశ్రీ లక్ష్మి నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్లు చైర్మన్ రేసులో ఉన్న వారు వేయడంతో పట్టణంలో ఉన్న ప్రజలు ఏ పార్టీకి మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిన



అవసరం ఉంది. ఏది ఏమైనా 2026 మున్సిపల్ పోరుకు ప్రధాన పార్టీలైన టిడిపి వైసిపి కాంగ్రెస్ పార్టీలో సైతం రేస్ లో ఉండడంతో ఏ పార్టీకి పట్టణ ముస్లిం ప్రజలు పట్టం కడతారో ఎవరిని మున్సిపల్ పీఠంపై కూర్చోబెడతారో ఈనెల 30 తేదీన భవితవ్యం తేలనుంది.



# ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వొద్దు

**-కొత్తచెర్వులో ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తనిఖీలు**
**-ప్రశాంత, పారదర్శక ఎన్నికలే లక్ష్యం.. అధికారులకు కీలక ఆదేశాలు**





**కొత్తచెర్వు, అక్టోబర్ 17 మనం న్యూస్:** ఎన్నికల నిర్వహణలో అప్రమత్తతే కీలకమని, ప్రతి ఏర్పాటును పక్కాగా పూర్తి చేసి ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికలు--2026 నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం కొత్తచెర్వు మండలంలో ఎన్నికల ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్తచెర్వులోని అప్పన్నగారి అక్కమ్మ శ్రీరామప్ప మెమోరియల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సంబంధించిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా భద్రతా చర్యలు, అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. ఓటర్లు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి దశలోనూ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికతకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, పంచాయతీరాజ్ ఎస్ఈ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యం.. గ్రామాభివృద్ధే ధ్యేయం

**- టి.ఎన్. పల్లి సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు కోలా బాబు సిద్ధం**
**- అవకాశం కల్పిస్తే గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా.. కోలా బాబు**



**నంబులపూలకుంట అక్టోబర్ 17 మనం న్యూస్:** మండలంలోని టి.ఎన్. పల్లి పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నానని కోలా బాబు తెలిపారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో టి.ఎన్. పల్లి సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆదరాభిమానాలతో అవకాశం లభిస్తే పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడమే తన ప్రధాన లక్ష్యమని కోలా బాబు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, పంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని తెలిపారు.

**పదవి కోసం కాదు.. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం**

సర్పంచ్ పదవిని బాధ్యతగా భావిస్తూ, ప్రజల సమస్యలను తన సమస్యలుగా తీసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని కోలా బాబు వెల్లడించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజల సహకారంతో టి.ఎన్. పల్లిని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలన్నదే తన ఆకాంక్షగా పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని కోలా బాబు తెలిపారు.

# గోరంట్ల సర్పంచ్ పీఠంపై పెద్దింటి రమేష్ బాబు గురి

**-కూటమి అభ్యర్థిత్వంపై ఆశలు.. పార్టీ పెద్దల ఆశీస్సుల కోసం ఎదురుచూపులు**
**-18 ఏళ్ల విద్యారంగ అనుభవం.. 26 ఏళ్ల ప్రజలతో అనుబంధం!**
**-గతంలో ఇండిపెండెంట్‌గా వార్డు మెంబర్‌గా విజయం.. ఇప్పుడు సర్పంచ్ పదవిపై ఆసక్తి**



**గోరంట్ల అక్టోబర్ 17 మనం న్యూస్ :** ఎన్నికల వేళ.. సర్పంచ్ పీఠంపై ఆశలు! ప్రజలతో సుదీర్ఘ అనుబంధం, విద్యారంగంలో విశేష అనుభవం, గతంలో వార్డు మెంబర్‌గా పనిచేసిన రాజకీయ నేపథ్యంతో గోరంట్ల సర్పంచ్ పదవిని ఆశిస్తున్న పెద్దింటి రమేష్ బాబు పేరు ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి ఎస్సీ రిజర్వేషన్‌కు కేటాయించడంతో ఆయన కూటమి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కోసం పార్టీ పెద్దల ఆశీస్సులు, అండదండలపై ఆశలు పెట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎంఏ, బీఈడీ విద్యార్హతలు కలిగిన పెద్దింటి రమేష్ బాబు గోరంట్లలోని ఎస్వీవీఎం డిగ్రీ కళాశాలలో దాదాపు 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. విద్యారంగంలో అనుభవంతో పాటు ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగిన ఆయన గతంలో గోరంట్ల 19వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి వార్డు మెంబర్‌గా విజయం సాధించారు. అలాగే దండోరా--ఎమ్మార్పీఎస్ గోరంట్ల మండల కన్వీనర్‌గా ఐదేళ్లపాటు పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. గోరంట్ల నాలుగో వార్డులో రేషన్ డీలర్‌గా సుమారు 26 సంవత్సరాలుగా కొనసాగుతున్న రమేష్ బాబుకు స్థానిక ప్రజలతో సుదీర్ఘ అనుబంధం ఉంది. పలకరింపులో ఆప్యాయత, మాటతీరులో వినయం, చిన్నాపెద్దలతో కలుపుగోలుతనం, సౌమ్య స్వభావం ఆయన ప్రత్యేకతలుగా స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులతోనూ సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన రాజకీయ ఆకాంక్షలకు నేపథ్యంగా నిలుస్తోంది.

రమేష్ బాబు తండ్రి స్వర్గీయ పెద్దింటి చౌడప్ప సైతం దాదాపు 20 సంవత్సరాలపాటు డీలర్‌గా పనిచేశారు. దీంతో పెద్దింటి కుటుంబానికి గోరంట్ల మండల పరిధిలో సుదీర్ఘ పరిచయం ఉంది. కుటుంబ నేపథ్యంతో పాటు తనకంటూ ఏర్పరచుకున్న ప్రజా సంబంధాలు రమేష్ బాబు సర్పంచ్ పదవిపై ఆశలు పెట్టుకోవడానికి ప్రధాన నేపథ్యంగా కనిపిస్తున్నాయి.

గోరంట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కూటమి అభ్యర్థిగా అవకాశం పొందాలనే ఉద్దేశంతో రమేష్ బాబు ఇటీవల తన అనుచర వర్గంతో కలిసి మంత్రి ఆశీస్సులు కోరేందుకు ప్రయత్నించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ఈ విషయంపై అధికారిక ధృవీకరణ రావాల్సి ఉంది. ప్రస్తుతం కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతూ పార్టీ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.

పార్టీ పెద్దల ఆశీస్సులు, అండదండలు లభిస్తే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గోరంట్ల గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేయాలనే ఆకాంక్షతో రమేష్ బాబు ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాల్లో చర్చ జరుగుతోంది. గ్రామంలోని మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం, అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడం, పారదర్శకమైన పాలనకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలపై దృష్టి సారించాలని భావిస్తున్నట్లు సమాచారం.

ప్రజలతో ఉన్న పరిచయాలు.. సేవారంగంలో అనుభవం.. రాజకీయాల్లో మరో అడుగు వేయాలనే ఆకాంక్ష! ఈ నేపథ్యంలో పెద్దింటి రమేష్ బాబు సర్పంచ్ అభ్యర్థిత్వంపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. కూటమి అభ్యర్థిగా ఆయనకు అవకాశం లభిస్తుందా? పార్టీ పెద్దల ఆశీస్సులు అందుతాయా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గోరంట్ల సర్పంచ్ పీఠం కోసం రమేష్ బాబు పెట్టుకున్న ఆశలు ఎంతవరకు నెరవేరుతాయో, కూటమి నాయకత్వం తీసుకునే తుది నిర్ణయంతోనే స్పష్టత రానుంది.

# స్థానిక సంస్థల ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలు తప్పకుండా పాటించాల్సిందే

- స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు రాజకీయ పార్టీలు "చేయవలసినవి మరియు చేయకూడనివి" నియమాలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 17 మనంన్యూస్ :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు "చేయవలసినవి మరియు చేయకూడనివి" నియమాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన తర్వాత మరియు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు పాటించవలసిన 'చేయవలసినవి' మరియు 'చేయకూడనివి' జాబితాను కమిషన్ రూపొందించిందని తెలిపారు. 'చేయవలసినవి' మరియు 'చేయకూడనివి' నియమాలకు సాధ్యమైనంత విస్తృత ప్రచారం కల్పించాలని, అందులోని విషయాలను అభ్యర్థులు రాజకీయ పార్టీలందరికీ తెలియజేయాలని కమిషన్ ఆదేశించిందని తెలిపారు. 'చేయవలసినవి' మరియు 'చేయకూడనివి' నియమాలను అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీల ఖచ్చితంగా పాటించాలన్నారు.చేయవలసినవి :1. ఎన్నికల ప్రకటనకు ముందే క్షేత్రస్థాయిలో వాస్తవానికి ప్రారంభమైన కొనసాగుతున్న కార్యక్రమాలు కొనసాగవచ్చు. 2. వరదలు, కరువు, తెగుళ్లు మరియు ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లోని ప్రజలకు సహాయ, పునరావాస చర్యలను ప్రారంభించి కొనసాగించవచ్చు. 3. తగిన ఆమోదాలతో, ప్రాణాంతక లేదా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు నగదు లేదా వైద్య సౌకర్యాల మంజూరు కొనసాగించవచ్చు. 4. ఎన్నికల సమావేశాలు నిర్వహించుకోవడానికి మైదానాల వంటి బహిరంగ ప్రదేశాలు అన్ని పార్టీలకు/పోటీ చేసే అభ్యర్థులకు నిష్పక్షపాతంగా అందుబాటులో ఉండాలి. అదేవిధంగా, అందరికీసమానఅవకాశాలుకల్పించేందుకు, హెలిప్యాడ్ల వినియోగం కూడా అన్ని పార్టీలకు/పోటీ చేసే అభ్యర్థులకు నిష్పక్షపాతంగా అందుబాటులో ఉండాలి. 5. ఇతర రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులపై విమర్శలు వారి విధానాలు, కార్యక్రమాలు, గత రికార్డు మరియు పనితీరుకు సంబంధించినవిగా ఉం డాలి. 6. ప్రతి వ్యక్తికి శాంతియుతమైన, ఆటంకాలు లేని గృహ జీవితం గడిపే హక్కును పూర్తిగా పరిరక్షించాలి. 7. ప్రతిపాదిత సమావేశాల ప్రదేశం మరియు సమయం గురించి స్థానిక పోలీసు అధికారులకు ముందుగానే పూర్తిగా తెలియజేయాలి మరియు అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలి. 8. ప్రతిపాదిత సమావేశం జరిగే ప్రదేశంలో ఏవైనాఆంక్షలు లేదా నిషేధాజ్ఞలు అమలులో ఉన్నట్లయితే, వాటిని పూర్తిగా గౌరవించాలి. అవసరమైతే, మినహాయింపు కోసం ముందుగానే దరఖాస్తు చేసుకుని పొందాలి. 9.ప్రతిపాదిత సమావేశాల కోసం లౌడ్‌స్పీకర్‌లు లేదా అలాంటి ఇతర సౌకర్యాలను ఉపయోగించడానికి తప్పనిసరిగా అనుమతి పొందాలి. 10. సమావేశాలకు ఆటంకం కలిగించే లేదా ఇతరత్రా గందరగోళం సృష్టించే వ్యక్తులతో వ్యవహరించడంలో పోలీసుల సహాయం తీసుకోవాలి. 11. ఏదైనా ఊరేగింపు ప్రారంభమయ్యే సమయం మరియు ప్రదేశం, అనుసరించాల్సిన మార్గం మరియు ఊరేగింపు ముగిసే సమయం మరియు ప్రదేశం ముందుగానే నిర్ణయించుకోవాలి మరియు పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలి. 12. ఊరేగింపు వెళ్ళే ప్రాంతాలలో అమలులో ఉన్న ఏవైనా ఆంక్షలను నిర్ధారించుకుని, వాటిని పూర్తిగా పాటించాలి. అలాగే అన్ని ట్రాఫిక్ నిబంధనలు మరియు ఇతర ఆంక్షలను కూడా పాటించాలి. 13. ఊరేగింపు సాగే మార్గం ట్రాఫిక్‌కు ఎటువంటి ఆటంకం కలిగించకూడదు. 14. శాంతియుతమైన, క్రమబద్ధమైన పోలింగ్ జరిగేలా చూసేందుకు ఎన్నికల అధికారులందరికీ అన్ని సమ యాల్లో సహకారం అందించాలి. 15. కార్మికులందరూ తప్పనిసరిగా బ్యాడ్జిలు లేదా గుర్తింపు కార్డులను ప్రదర్శించాలి. 16. ఓటర్లకు జారీ చేసే అనధికారిక గుర్తింపు పత్రాలు సాదా (తెల్ల) కాగితంపై ఉండాలి మరియు వాటిపై ఎటువంటి చిహ్నం, అభ్యర్థి పేరు లేదా పార్టీ పేరు ఉండకూడదు. 17. ప్రచార కాలంలో మరియు పోలింగ్ రోజున వాహనాల రాకపోకలపై విధించిన ఆంక్షలను పూర్తిగా పాటించాలి. 18. ఓటర్లు, అభ్యర్థులు మరియు వారి ఎన్నికల/పోలింగ్ ఏజెంట్లు మినహా, రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి నిర్దిష్టమైన, చెల్లుబాటు అయ్యే అధికార పత్రం ఉన్న వ్యక్తులు మాత్రమే ఏ పోలింగ్ బూత్‌లోకి అయినా ప్రవేశించగలరు. ఎంతటి ఉన్నత పదవిలో ఉన్న అధికారి / నాయకుడు అయినా ఈ నిబంధన నుండి మినహాయింపు పొందరు. 19. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు లేదా సమస్య ఉంటే, దానిని కమిషన్/రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్/రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమించిన పరిశీలకుడి దృష్టికి తీసుకురావాలి. 20. ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలకు సంబంధించిన అన్ని విషయాలలో రాష్ట్ర ఎన్నికల సంఘం, రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా ఎన్నికల ప్రాధికార సంస్థ యొక్క ఆదేశాలు/ఆదేశాలు/సూచనలు పాటించవలెను. 21. మీరు ఆ నియోజకవర్గానికి చెందిన ఓటరు, అభ్యర్థి లేదా అభ్యర్థి ఎన్నికల ఏజెంట్ కానట్లయితే, ప్రచార కాలం ముగిసిన తర్వాత నియోజకవర్గాన్ని / స్థానిక సంస్థను విడిచి వెళ్ళాలి. చేయకూడనివి :1. అధికారంలో ఉన్న పార్టీ/ప్రభుత్వం సాధించిన విజయాలకు సంబంధించి ప్రజా ధన ఖర్చుతో చేసే ఎలాంటి ప్రకటనలైనా నిషేధించబడినవి. 2. ఏ మంత్రి అయినా, వారు అభ్యర్థి అయితే తప్ప లేదా కేవలం ఓటు వేయడానికి ఓటరుగా ఉంటే తప్ప, ఏ పోలింగ్ కేంద్రంలోకి గానీ లేదా ఓట్ల లెక్కింపు ప్రదేశంలోకి గానీ ప్రవేశించరాదు. 3. అధికారిక పనిని ప్రచారం/ఎన్నికల ప్రచారంతో అస్సలు కలపకూడదు. 4. ఓటరుకు ఆర్థికంగా గానీ లేదా మరే విధంగా గానీ ఎలాంటి ప్రలోభం చూపరాదు. 5. ఓటర్ల కుల/మత పరమైన భావాలను ఆశ్రయించరాదు. 6. వివిధ కులాలు, వర్గాలు లేదా మత లేదా భాషా సమూహాల మధ్య ఇప్పటికే ఉన్న విభేదాలను తీవ్రతరం చేసే, పరస్పర ద్వేషాన్ని సృష్టించే లేదా ఉద్రిక్తతకు కారణమయ్యే ఎలాంటి కార్యకలాపాలను ప్రయత్నించరాదు. 7. ఇతర పార్టీల నాయకులు లేదా కార్యకర్తల ప్రజా కార్యకలాపాలతో సంబంధం లేని వ్యక్తిగత జీవితంలోని ఏ అంశాన్ని విమర్శించడానికి అనుమతించబడదు. 8. ధృవీకరించని ఆరోపణలు లేదా వక్రీకరణల ఆధారంగా ఇతర పార్టీలను లేదా వారి కార్యకర్తలను విమర్శించరాదు. 9. దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు లేదా ఏవైనా ప్రార్థనా స్థలాలను ఎన్నికల ప్రచారం కోసం, అంటే ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రసంగాలు, పోస్టర్లు, సంగీతం మొదలైన వాటి కోసం ఉపయోగించరాదు. 10. లంచం, అనుచిత ప్రభావం, ఓటర్లను బెదిరించడం, నకిలీ వ్యక్తిగా ప్రచారం చేయడం, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, పోలింగ్ ముగిసే సమయానికి నిర్ణయించిన గంటతో ముగిసే 48 గంటల వ్యవధిలో బహిరంగ సభలు నిర్వహించడం మరియు ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లడం, తీసుకురావడం వంటి అవినీతి పద్ధతులు లేదా ఎన్నికల నేరాలైన కార్యకలాపాలు నిషేధించబడ్డాయి. 11.వ్యక్తులఅభిప్రాయాలకు లేదా కార్యకలాపాలకు నిరసనగా వారి ఇళ్ల ముందు ప్రదర్శనలు లేదా పికెటింగ్ చేపట్టరాదు. 12. స్థానిక చట్టాలకు లోబడి, యజమాని యొక్క నిర్దిష్ట అనుమతి (సంబంధిత అధికారులకు చూపించవలసినది) లేకుండా, ఎవరూ ఏ వ్యక్తి యొక్క భూమి, భవనం, ప్రహరీ గోడ, వాహనాలు మొదలైనవాటిని జెండా స్తంభాలు నిలబెట్టడానికి, బ్యానర్లు పెట్టడానికి, నోటీసులు అతికించడానికి లేదా నినాదాలు రాయడానికి మొదలైన వాటి కోసం ఉపయోగించరాదు. 13. ఇతర రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు నిర్వహించే బహిరంగ సమావేశాలు లేదా ఊరేగింపులలో ఎటువంటి ఆటంకాలు సృష్టించరాదు. 14. ఇతర పక్షం సమావేశాలు నిర్వహిస్తున్న ప్రదేశాలలో ఊరేగింపులు చేపట్టరాదు. 15. ఊరేగింపులో పాల్గొనేవారు క్షిపణులుగా లేదా ఆయుధాలుగా దుర్వినియోగం చేయగల ఎలాంటి వస్తువులను తమ వెంట తీసుకువెళ్లకూడదు. 16. పోలింగ్ రోజున గుర్తింపు పత్రాల పంపిణీ కోసం ఉపయోగించే ప్రదేశంలో లేదా పోలింగ్ బూత్‌ల సమీపంలో పోస్టర్లు, జెండాలు, చిహ్నాలు లేదా మరే ఇతర ప్రచార సామగ్రిని ప్రదర్శించరాదు. 17. స్థిరంగా ఉన్నా లేదా కదిలే వాహనాలపై అమర్చబడినా, లౌడ్‌స్పీకర్‌లను ఉదయం 6 గంటల ముందు గానీ లేదా రాత్రి 10 గంటల తర్వాత గానీ, సంబంధిత అధికారుల ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఉపయోగించరాదు. 18. సంబంధిత అధికారుల ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా బహిరంగ సమావేశాలు మరియు ఊరేగింపులలో లౌడ్‌స్పీకర్లను కూడా ఉపయోగించరాదు. సాధారణంగా, అటువంటి సమావేశాలు/ఊరేగింపులు రాత్రి 10.00 గంటల తర్వాత కొనసాగించడానికి అనుమతించబడవు మరియు అవి స్థానిక చట్టాలు, ఆ ప్రాంతంలోని భద్రతా ఏర్పాట్లపై స్థానికుల అభిప్రాయాలు మరియు వాతావరణ పరిస్థితులు, పండుగల కాలం, పరీక్షల సమయం మొదలైన ఇతర సంబంధిత అంశాలకు లోబడి ఉంటాయి. 19. ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ చేయకూడదు. 20. ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సోషల్ మీడియా మరియు వెబ్ మీడియా ద్వారా ప్రచారం కోసం చేసే ఏ రాజకీయ ప్రకటన అయినా మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసీ ) ద్వారా ముందస్తు ధృవీకరణ పొందాలి. ప్రచార ప్రయోజనం కోసం ఈ మాధ్యమాల ద్వారా వ్యాప్తి చెందే ఏదైనా అభ్యంతరకరమైన కంటెంట్ అభ్యర్థులను ప్రాసిక్యూషన్‌కు బాధ్యులను చేస్తుంది. 21. పోలింగ్ రోజున, భద్రతాపరమైన ముప్పు ఉందని అంచనా వేయబడి, అందువల్ల అధికారిక భద్రత కల్పించబడిన ఏ వ్యక్తి అయినా తన భద్రతా సిబ్బందితో పోలింగ్ కేంద్రం ప్రాంగణం పరిసరాల్లోకి (100 మీటర్ల లోపల) ప్రవేశించరాదు. అంతేకాకుండా, పోలింగ్ రోజున అటువంటి వ్యక్తి తన భద్రతా సిబ్బందితో కలిసి నియోజకవర్గంలో తిరగరాదు. ఒకవేళ అధికారిక భద్రత పొందిన వ్యక్తి ఓటరు కూడా అయితే, అతను/ఆమె భద్రతా సిబ్బందితో కలిసి కేవలం ఓటు వేయడానికి మాత్రమే తన కదలికలను పరిమితం చేసుకోవాలి. 22. భద్రతాపరమైనముప్పు ఉందనిఅంచనా వేయబడి, తత్ఫలితంగా అధికారిక భద్రత కల్పించబడిన వ్యక్తిని గానీ, లేదా తనకంటూ ప్రైవేట్ భద్రతా సిబ్బందిని కలిగి ఉన్న వ్యక్తిని గానీ, ఎన్నికల ఏజెంట్‌గా గానీ, పోలింగ్ ఏజెంట్‌గా గానీ, లేదా కౌంటింగ్ ఏజెంట్‌గా గానీ నియమించరాదు.

## మోహిని అలంకరణతో దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత



**అమరాపురం, అక్టోబర్ 17,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో వెలసిన ఆర్యవైశ్యల ఆరాధ్యదైవమైన శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి మాత శనివారం మోహిని అలాంలంకరణలో దర్శన మిచ్చారు. శరన్నవ రాత్రులు మహోత్సవ వేడుకల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి మాతకు వివివిధ అభిషేకములు జరిపి ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యమహిళలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆర్య వైశ్య సోదరులు భక్తులు పాల్గొన్నారు.